RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ ఆయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 258 పేజీలు - 08 సోమవారం 11 ఆగస్టు 2025

## వాళ్లు ప్రతి ఒక్కరికీ తామే బాస్‌లు అనుకుంటున్నారు..

### - అమెరికాపై రక్షణమంత్రి రాజ్‌నాథ్ ఫైర్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 10:**అమెరికా తనపట్ల వ్యవహరిస్తున్న తీరుపై భారత్ మరోసారి మండి పడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పరోక్షంగా విమర్శలు గుప్పించారు. భారత వస్తువులపై అదనంగా 25 శాతం సుంకాలు విధించిన నేపథ్యంలో రాజ్‌నాథ్ తాజా వ్యాఖ్యలు చేశారు. కొన్ని దేశాలు భారత ఆర్థిక పురోగతిని అసూయతో చూస్తూ ఆ పురోగతిని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాయని ఆరోపించారు.కొందరు 'బాస్'లు భారతదేశం వేగంగా అభివృద్ధి చెందడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. 'మనమే అందరికీ బాస్ అయితే, భారత్ ఇంత వేగంగా ఎలా అభివృద్ధి చెందుతోంది అని వాళ్లు అసూయ పడుతున్నారు' అని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. మధ్యప్రదేశ్‌లోని రైసెన్ జిల్లా ఉమరియా గ్రామంలో బీఈఎంఎల్ కొత్త యూనిట్‌కు శంకుస్థాపన చేసిన సందర్భంగా రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు.కొన్ని దేశాలు భారతీయ ఉత్పత్తులను ఇతర దేశాల ఉత్పత్తుల కంటే ఖరీదైనవిగా చేయడానికి ప్రయత్నిస్తున్నాయని రాజ్‌నాథ్ ఆరోపించారు. ధరలు పెరిగితే ప్రపంచం వాటిని కొనడం మానేస్తుందని ఆ దేశాలు భావిస్తున్నాయని అన్నారు. భారత్ వేగంగా ముందుకు సాగుతోందని, ఏ శక్తీ భారత్‌ను ప్రపంచంలో గొప్ప శక్తిగా ఎదగకుండా ఆపలేదని చెప్పారు.

# భారీ వర్ష సూచన..



## వరద ప్రాంతాల్లో సీఎం ఆకస్మిక తనిఖీలు

### శాశ్వత పరిష్కారానికి అధికారులకు సీఎం ఆదేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 10:**నగరంలో భారీ వర్షాల కారణంగా వరదలతో ముంచెత్తుతున్న ప్రాంతాల్లో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఇటీవల తక్కువ సమయంలో విపరీతమైన వర్షం కురవడం, పలుచోట్ల వరదలు ముంచెత్తుతున్న ప్రాంతాలను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన ముఖ్యమంత్రి అలాంటి ప్రాంతాల్లో శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమీర్‌పేట్ బుద్ధనగర్, మైత్రివనం, బాల్కంపేట తదితర ప్రాంతాల్లో వరద ముంపుతో ప్రభావిత కాలనీలను ముఖ్యమంత్రి ఆదివారం ఆకస్మిక సందర్శించి పరిశీలించారు. బుద్ధనగర్‌లో వరద నీటి డ్రెయిన్ సిస్టమ్‌ను పరిశీలించి అక్కడే అధికారులకు తగిన సూచనలు చేశారు. బాల్కంపేట ముంపు ప్రభావిత ప్రాంతంలో తలెత్తుతున్న సమస్యలను హైడ్రా కమిషనర్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుద్ధనగర్ ప్రాంతంలో కాలనీ రోడ్డు కంటే డ్రైనేజీ కాలువ ఎక్కువ ఎత్తులో ఉండటంతో ఇరుకుగా మారి వరద తీవ్రత పెరుగుతోందని గమనించిన ముఖ్యమంత్రి వెంటనే తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆ కాలనీకి పక్కనే గంగూబాయి బస్తీకుంటను సందర్శించి ముఖ్యమంత్రి అధికారులకు పలు సూచనలు చేశారు. బస్తీకుంటను కొంతమంది పూడ్చేసి పార్కింగ్ కోసం వినియోగిస్తున్నారని స్థానికులు కొందరు ముఖ్యమంత్రికి ఫిర్యాదు చేశారు. ఆ ప్రాంతంలో ప్రత్యేక మిగతా2లో...

## త్వరలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ప్రధాని



**తొలి అక్షరం/బెంగళూరు,ఆగస్టు 10:**ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి బెంగళూరుకు వచ్చాను అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. బెంగళూరులో ఆయన మూడు వందేభారత్ రైళ్లు, మెట్రో ఎల్లో మార్గాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ విజయంలో బెంగళూరు కూడా భాగస్వామి అని తెలిపారు. ఉగ్రవాదుల స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసిందని పేర్కొన్నారు. మౌలిక సౌకర్యాలు మరింత అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టామని మిగతా2లో...

## చివరి పొలాల వరకు సాగునీరు..



**తొలి అక్షరం/అమరావతి, ఆగస్టు 10:** రాయలసీమకు జీవనాడిగా నిలిచే హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టులో కృష్ణా జలాలు పరవళ్లు తొక్కుతున్న దృశ్యాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోషల్ మీడియాలో పంచుకున్నారు. కృష్ణమ్మ ప్రవాహం చూసి తన మనసు పులకరించిపోయిందని తెలిపారు. ఈ సీజన్‌లో ప్రాజెక్టు కింద ఉన్న చివరి పొలాల వరకు నీరు అందించాలన్న తమ కల సాకారమవుతోందని సంతోషం వ్యక్తం మిగతా2లో...

## రాహుల్ గాంధీకి కర్నాటక ఎన్నికల అధికారి నోటీసులు..!




**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 10:** లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి కర్నాటక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నోటీసులు జారీ చేశారు. ఇటీవల ఓట్ల దొంగతనంపై ఆయన చేసిన ఆరోపణలకు సంబంధించి డాక్యుమెంటరీ ఆధారాలను సమర్పించాలని కోరారు. మహదేవపుర నియోజకవర్గంలోనే నకిలీ ఎంట్రీలు, ఫేక్ అడ్రస్‌లు, ఒకే చోట రిజిస్ట్రేషన్ ద్వారా 1,00,250 ఓట్లు దొంగిలించారని రాహుల్ ఆరోపించిన విషయం తెలిసిందే. ఈసీఐ డేటా ఆధారంగా 70 సంవత్సరాల ఓటరు శకున్ రాణి రెండుసార్లు ఓటు వేశారన్న రాహుల్ ఆరోపణలపై నోటీసుల్లో పేర్కొంది. సీఈవో కార్యాలయం ప్రాథమిక విచారణలో ఆమె ఒకేసారి మాత్రమే ఓటు వేసిందని పేర్కొంది. శకున్ రాణి లేదంటే.. మరెవరైనా సరే రెండుసార్లు ఓటు వేశారని మీరు నిర్ధారించిన సంబంధిత పత్రాలను అందించాలని.. తద్వారా వివరణాత్మకంగా విచారణ మిగతా2లో...

## బిజెపి తీర్థం తీసుకున్న గువ్వల



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 10:**రానున్న రోజుల్లో వివిధ పార్టీల నుంచి తమ పార్టీలోకి అనేక మంది నాయకులు పెద్ద ఎత్తున రానున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. బిఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వల బాల రాజు ఆదివారం బిజెపిలో చేరారు. నాంపల్లిలోని పార్టీ కార్యాలయానికి గువ్వల తన అనుచరులతో వచ్చారు. పార్టీ అధ్యక్షుడు రాంచందర్ రావుకు గువ్వల మెడలో పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాంచందర్ రావు ప్రసంగిస్తూ అవుటర్ రింగ్ రోడ్డు వద్ద గ్రేటర్‌కు గేట్ వే ఆఫ్ హైదరాబాద్ స్వాగత ద్వారం నిర్మించాలని అధికారులను ఆదేశించడాన్ని ప్రస్తావిస్తూ బిజెపిలోకి గేట్ వే ఆఫ్ తెలంగాణగా మారుతుం దన్నారు. ఇప్పుడు బాలరాజు చేరినట్లే ఇంకా వివిధ పార్టీల నుంచి అనేక మంది నాయకులు రాబోతున్నారని ఆయన తెలిపారు.మేధావులు, న్యాయవాదులు, రైతులు, యువకులు, మహిళలు, నిరుద్యోగులు బిజెపిలోకి రావాలని ఆయన పిలుపునిచ్చారు. తాను పార్టీ అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత 16 జిల్లాల్లో 3500 కిలో మీటర్ల వరకూ పర్యటించానని అన్నారు. ఈ సందర్భంగా వేలాది మంది కార్యకర్తలను కలుసుకున్నానని, దారి పొడుగునా ప్రజలు తమ సమస్యల గురించి చెప్పారని ఆయన తెలిపారు. మిగతా2లో...

## వృథాగా పోతున్న నీటిని వినియోగించుకోవడానికి కృషి చేస్తున్నాం: భట్టి



**తొలి అక్షరం/హైదరాబాద్,ఆగస్టు 10:** అనేక దశాబ్దాల నుంచి రైతులు నీటికి ఇబ్బందులు పడుతున్నారని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. తమకు నీళ్లు రావట్లేదని గతంలో ఈ ప్రాంత ప్రజలు పాలకులను వేడుకున్నారని అన్నారు. ఖమ్మం జిల్లా మధిర వంగవీడులో రూ. 630.30 కోట్ల వ్యయంతో జవహర్ ఎత్తిపోతల పథకానికి మిగతా2లో...


2లో

## ఆదిలాబాద్ ఐటి టవర్ పురోగతిపై కెటిఆర్ హర్షం

## పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక..

### 550 మందిపై బైండోవర్ కేసులు




**తొలి అక్షరం/అమరావతి, ఆగస్టు 10:**జడ్పీటీసీ ఉప ఎన్నికల నేపథ్యంలో పులివెందుల లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పులివెందుల నియోజకవర్గంలో ఐదు పోలింగ్ కేంద్రాలు ఉండగా వాటన్నింటినీ సమస్యాత్మకమైనవిగా గుర్తించారు. ఇక ఒంటిమిట్టలో 17 పోలింగ్ కేంద్రాలు ఉండగా.. అందులో 4 పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మకంగా ఉన్నాయని పోలీసులు గుర్తించారు. జడ్పీటీసీ ఎన్నికల కోసం పోలీసులు భారీగా బందోబస్తు నిర్వహిస్తు న్నారు. ఇప్పటివరకు పులివెందులలో మిగతా2లో...

## దేవాదుల ప్రాజెక్టు పూర్తికి కట్టుబడి ఉన్నాం: ఉత్తమ్


2లో


## రూ.998 కోట్లతో కండ్లకోయలో ఐటీ పార్కు



**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్టు 10:** మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కండ్లకోయ వద్ద రాష్ట్రంలోనే ఎత్తయిన భారీ ఐటీ సౌధాన్ని నిర్మించాలని గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం నిర్ణయి ంచిన విషయం తెలిసిందే. ప్రైవేటు భాగస్వా మ్యంతో రూ.998 కోట్లతో ఈ భారీ నిర్మాణం చేపట్టనున్నట్లు అప్పట్లో ప్రకటించారు. 100 కంపెనీలకు వసతి కల్పించి లక్ష మందికి ఉపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. తెలంగాణ గేట్‌వే పేరిట మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా కండ్లకోయ అవుటర్ రింగ్ రోడ్డు జంక్షన్ వద్ద రాష్ట్రంలోనే ఎత్తయిన భారీ మిగతా2లో...

## ఏ ఓటర్ పేరును జాబితా నుంచి తొలగించబోం..!

### సుప్రీంకోర్టులో ఈసీ అఫిడవిట్..!



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఆగస్టు 10:**బిహార్‌లో చేపట్టిన ఓటర్ లిస్ట్ ప్రత్యేక సవరణవిషయంలో తీవ్రమైన నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. ఓటర్ల జాబితా నుంచి ఓటర్లను తొలగించారన్న మిగతా2లో...

# భారీ వర్ష సూచన..

(మొదటి పేజీ తరువాయి)

ట్రంక్ లైన్ ఏర్పాటు చేసి వరద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, అందుకు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల పలు సందర్భాల్లో వరద నీరు నిలిచిన మైత్రీవనం వద్ద పరిస్థితిని పరిశీలించారు. స్థానికుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అమీర్ పేట బుద్ధనగర్‌లో జశ్వంత్ అనే బాలుడితో ముఖ్యమంత్రి వివరాలు ఆరా తీశారు. బాలుడిని వెంట తీసుకుని ఆ ప్రాంతాన్ని కలియతిరిగారు. తాను 7వ తరగతి చదువుతున్నానని, వరద నీరు ఇంట్లోకి వచ్చి పుస్తకాలు తడిసిపోయాయని ఆ బాలుడు ముఖ్యమంత్రికి వివరించారు. భవిష్యత్తులో వరద పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తానని ముఖ్యమంత్రి బాలుడికి ధైర్యం చెప్పారు. ఆయా ప్రాంతాలను పరిశీలించిన తర్వాత ముఖ్యమంత్రి తీసుకోవలసిన చర్యలపై జీహెచ్‌ఎంసీ కమిషనర్, హైడ్రా కమిషనర్లకు, సంబంధిత అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు.

## త్వరలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్: ప్రధాని

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. మౌలిక సౌకర్యాల కల్పనలో బెంగళూరు రోల్‌మోడల్‌గా నిలిచిందని కొనియాడారు. ప్రపంచంలో భారత్ మూడో అతి పెద్ద మెట్రో నెట్‌వర్క్ కలిగి ఉందని తెలిపారు.భారత్ వేగవంతమైన అభివృద్ధిని నమోదు చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. 2014లో భారత్‌లో కేవలం 74 విమానాశ్రయాలే ఉన్నాయని.. ప్రస్తుతం ఆ సంఖ్య 160కి చేరిందని తెలిపారు. ఆరోగ్యం విద్యా రంగాల్లో కీలక మార్పులు తీసుకువచ్చామని.. త్వరలో భారత్ మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారబోతోందని ధీమా వ్యక్తం చేశారు.

# చివరి పొలాల వరకు సాగునీరు..

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాల్లో సుమారు 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. ఈ లక్ష్య సాధనలో భాగంగా, ప్రభుత్వం రికార్డు సమయంలో కాల్వల విస్తరణ పనులు చేపట్టిందని, అందువల్లే ప్రస్తుతం హంద్రీ-నీవా కాల్వల్లో అత్యధిక సామర్థ్యంతో నీటి ప్రవాహం కొనసాగుతోందని వివరించారు.ప్రతి ప్రాజెక్టు, ప్రతి చెరువు నింపి, చివరి ఆయకట్టు భూమిని తడపాలన్నదే తమ ఆశయమని స్పష్టం చేశారు. ప్రస్తుతం కాల్వల్లో ప్రవహిస్తున్న జలాలు రైతుల ఆశలను నెరవేర్చుతున్నాయని, వారి ముఖాల్లో కనిపిస్తున్న ఆనందం తమ ప్రభుత్వ సంకల్పానికి మరింత బలాన్నిస్తోందని చంద్రబాబు తెలిపారు.

## రాహుల్ గాంధీకి కర్నాటక ఎన్నికల అధికారి నోటీసులు..!

(మొదటి పేజీ తరువాయి)

చేపట్టవచ్చని సీఈవో అన్బుకుమార్ నోటీసుల్లో పేర్కొన్నారు.రాహుల్ గాంధీ ప్రజంటేషన్‌లో చూపించిన టిక్ మార్క్ చేసిన పత్రం పోలింగ్ అధికారి జారీ చేసిన పత్రం కూడా కాదని వెల్లడైందని ఆయన పేర్కొన్నారు. న్యూఢిల్లీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ బీజేపీకి ప్రయోజనం చేకూర్చేందుకు ఎన్నికలను ఈసీ కొరియోగ్రఫీ చేస్తోందని ఆరోపించారు. ఈ సమావేశంలోనే మహదేవపుర నియోజకవర్గంలో ఫేక్ ఓటర్ల నమోదు, ఫేక్ చిరునామాలు, ఒకే చోట బల్క్ రిజిస్ట్రేషన్ ద్వారా లక్షకుపైగా ఓట్లను దొంగిలించినట్లుగా రాహుల్ ఆరోపించారు. ఇది ఎన్నికల కమిషన్ డేటా అని.. ఈ సమాచారాన్ని ఎవరూ తిరస్కరించలేరన్నారు. అయితే, ఈసీని మరోసారి టార్గెట్ చేస్తూ votechori.in వెబ్‌సైట్‌ను లాంచ్ చేశారు. ఇందులో భాగస్వాములు కావాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# బిజెపి తీర్థం తీసుకున్న గువ్వల

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్‌ను ప్రజలు విశ్వసించి ఓట్లు వేసి గెలిపిస్తే, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని ఆయన విమర్శించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలన చూశారు కాబట్టి ఒక దఫా బిజెపికి అధికారం ఇచ్చి చూడండి అని ఆయన కోరారు.ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ఫేక్ ఓట్లు, ఓట్ల చోరీ అంటూ కొత్త రాగం అందుకుని తప్పుడు ప్రచారం చేస్తున్నారని రాంచందర్ రావు విమర్శించారు. హిమాచల్ ప్రదేశ్, కర్నాటక, తెలంగాణ రాష్ట్రాల్లో కాంగ్రెస్ గెలుపొందినప్పుడు ఫేక్ ఓట్లు, ఓట్ల చోరీ గుర్తు రాలేదా? అని ఆయన ప్రశ్నించారు. బిజెపి ఓడినా, గెలుపొందినా ప్రజాస్వామ్యాన్ని విశ్వసిస్తుందని ఆయన తెలిపారు.మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రసంగిస్తూ దేశ భక్తి కలిగిన అనేక మంది ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీలు బిజెపి వైపు చూస్తున్నారని అన్నారు. ప్రధాని మోడి ప్రతి పేద వాడికి సంక్షేమం, ప్రభుత్వ ఫలాలు, గౌరవం అందాలని ప్రయత్నిస్తున్నారని ఆయన తెలిపారు. నిబద్ధత గల కార్యకర్తగా పని చేస్తానని గువ్వల తెలిపారు.

## వృథాగా పోతున్న నీటిని వినియోగించుకోవడానికి కృషి చేస్తున్నాం: భట్టి

(మొదటి పేజీ తరువాయి)

శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ..ఈ ప్రాంత ప్రజల అవసరాలను తీర్చేందుకు గానూ వృథాగా పోతున్న నీటిని వినియోగించుకోవడానికి కృషి చేస్తున్నామని తెలియజేశారు. ఈ ప్రాంతానికి నీళ్లు ఇవ్వడం అదృష్టంగా భావిస్తున్నామని, పని చేసే కార్యకర్తలకు తప్పకుండా గుర్తింపు వస్తుందని అన్నారు. నాగార్జున సాగర్ కెనాల్ వల్లే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## ఆదిలాబాద్ ఐటి టవర్ పురోగతిపై కెటిఆర్ హర్షం

**తొలి అక్షరం/హైదరాబాద్, ఆగస్ట్ 10:** నల్గొండ, వరంగల్, కరీనగర్, నిజాబాబాద్ లో ఐటి హబ్‌లు ఏర్పాటు చేశామని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తెలిపారు. ఆదిలాబాద్ ఐటి టవర్ పురోగతిపై కెటిఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పుడు ఆదిలాబాద్ కూడా ఐటి టవర్ల జాబితాలోకి చేరిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ సంకల్పాన్ని కొనసాగిస్తుందని ఆశిస్తున్నానని కెటిఆర్ పేర్కొన్నారు.



# పులివెందుల జడ్పీటీసీ ఎన్నిక..

(మొదటి పేజీ తరువాయి)

550 మందిపై బైండోవర్ కేసులు నమోదయ్యాయి. పులివెందుల, ఒంటిమిట్టలో ఉప ఎన్నిక నేపథ్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. రెండు ప్రాంతాల్లో 1100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. పులివెందులలో ఇప్పటికే 550 మందిపై బైండోవర్ కేసులు పెట్టామని తెలిపారు. అనుమానిత వ్యక్తులపై పోలింగ్ రోజు గృహ నిర్బంధం చేస్తామని పేర్కొన్నారు. మీడియాపై డ్రోన్ కెమెరాలతో నిఘా ఉంచుతామని చెప్పారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలింగ్ సందర్భంగా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే వదిలిపెట్టేది లేదని స్పష్టం చేశారు.ఇవాళ సాయంత్రంతో ఎన్నికల ప్రచారం ముగియనుండటంతో.. 5 గంటల తర్వాత నుంచి స్థానికేతరులు గ్రామాల్లో ఉండటానికి వీల్లేదని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ఎక్కడా ఎటువంటి అల్లర్లు జరగకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తామని వెల్లడించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# దేవాదుల ప్రాజెక్టు పూర్తికి కట్టుబడి ఉన్నాం: ఉత్తమ్



**తొలి అక్షరం/ఏటూరునాగారం, ఆగస్ట్ 10:** కాళేశ్వరం నివేదిక చూసి నిర్ఘాంతపోయామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. గత పాలకుల అవినీతి, అసమర్థత వల్లే కూలిపో యిందని కమిషన్ చెప్పిందని పేర్కొన్నారు. ఆదివారం ఆయన, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్కతో కలిసి ములుగు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా దేవాదుల పంపుహౌస్‌ను పరిశీలించి.. పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. తమ ప్రభుత్వానికి దేవాదుల అత్యంత ముఖ్యమైన ప్రాజెక్టు అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే 6 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు భూసేకరణ కోసం రూ.67 కోట్లు అవసరం అవుతుందని చెప్పారు. పెండింగ్ బిల్లులు కూడా త్వరగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉత్తమ్ మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేసేందుకు కట్టుబడి ఉన్నామని హామీ ఇచ్చారు. ఛత్తీస్‌గఢ్‌లోని ముంపు ప్రాంతాలకు పరిహారం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భూసేకరణపై కలెక్టర్లు త్వరగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆ తర్వాత కాళేశ్వరం విషయంలో గత బిఆర్ఎస్‌పై ఉత్తమ్ విమర్శల వర్షం కురిపించారు. "కాళేశ్వరం డిజైన్ చేసింది వారే.. కూలిపోయింది వారి హయాంలోనే. కాళేశ్వరం నివేదికపై ఎలాంటి రాజకీయాలు లేవు. నీటిని 3 బ్యారేజీల్లో నిల్వ ఉంచొద్దని ఎన్‌డిఎస్‌ఎ స్పష్టంగా చెప్పింది. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టి తీరుతాం" అని ఉత్తమ్ అన్నారు.

# రూ.998 కోట్లతో కండ్లకోయలో ఐటీ పార్కు

(మొదటి పేజీ తరువాయి)

ఐటీ సౌధాన్ని రూ.998 కోట్లతో ప్రైవేటు భాగస్వామ్యంతో నిర్మించాలని గత ప్రభుత్వం నిర్ణయించింది. ఐటీ పార్కులో కార్యాలయ భవనాలు, వాణిజ్య కేంద్రం, హోటల్, నివాస భవనాలు, ఆతిథ్య కేంద్రాలు, వాణిజ్య సముదాయాలుంటాయి. 100 కంపెనీలకు అందులో వసతి కల్పించి, లక్ష మందికి ఉపాధి కల్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం.దీనికోసం ఐటీ సౌధం ఉమ్మడి అభివృద్ధి పేరిట రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ (టీఎస్‌ఐఐసీ) ప్రైవేటు సంస్థల నుంచి ప్రతిపాదనలు కోరింది. ఒకే సంస్థ లేదా వివిధ సంస్థలతో కూడిన కన్సార్షియాల నుంచి బిడ్లను ఆహ్వానించింది. ఈ భారీ ప్రాజెక్టుకు సీఎం కేసీఆర్ పుట్టిన రోజును పురస్కరించుకుని 2022లో ఫిబ్రవరి 17న మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఇందులో నిర్మించే ఐటీ సౌధంలో ఐటీ, దాని అనుబంధ కార్యకలాపాలకు 11 లక్షల చదరపు అడుగులు, ఐటీయేతర కార్యకలాపాలకు 11 లక్షల చదరపు అడుగులు కేటాయించేలా ప్రతిపాదించారు. నిర్మాణానికి ముందుకొచ్చే సంస్థ టీఎస్‌ఐఐసీతో ఒప్పందం చేసుకుని ఐటీ సౌధాన్ని నిర్దేశించిన గడువులోపు నిర్మించి అప్పగించాలి. కేటాయించిన మొత్తం 10.12 ఎకరాల స్థలంలో 40 మీటర్ల ఎత్తులో 14 అంతస్తులు 22 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ ఐటీ పార్కును నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# దేవుడి మీద నమ్మకం ఉంది.. అంతిమంగా ధర్మమే గెలుస్తుంది..

- పులివెందుల ఎన్నికపై జగన్ కీలక వ్యాఖ్యలు



**తొలి అక్షరం/పులివెందుల, ఆగస్ట్ 10:** ఏపీ సీఎం చంద్రబాబు అప్రజాస్వామిక, అరాచకవాదని, రౌడీ రాజకీయాలు తప్ప ప్రజల అభిమానాన్ని, ప్రజల మనసును గెలుచుకుని రాజకీయాలు చేయరని, కుట్రలు చేసి, దాడులు, దౌర్జన్యాలు చేసి, అబద్ధాలు చెప్పి, మోసాలుచేసి, వెన్నుపోట్లు పొడిచి కుర్చీని లాక్కోవాలని చూస్తారని అనడానికి మరోమారు మన కళ్లెదుటే రుజువులు కనిపిస్తున్నాయని వైఎస్ జగన్ విమర్శించారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ స్థానాల ఉప ఎన్నికల్లో ప్రజాస్వామ్యానికి పాతర వేస్తూ ఆయన చేస్తున్న నిస్సిగ్గు, బరితెగింపు రాజకీయాలే దీనికి సాక్ష్యాలు అని అన్నారు.ముఖ్యమంత్రిగా తనకున్న అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ చంద్రబాబు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరగనీయ కుండా, కుట్రపూరితంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారని వైఎస్ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు, ఆయన అడుగులకు మడుగులొత్తే కొంతమంది అధికారులు, టీడీపీ అరాచక గ్యాంగులు, ఈ గ్యాంగులకు కొమ్ముకాసే మరి కొంతమంది పోలీసులు వీరంతా ముఠాగా ఏర్పడి అక్కడి ఎన్నికను హైజాక్ చేయడానికి దుర్మార్గాలు, దారుణాలకు పాల్పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) వేదికగా స్పందించిన జగన్.. చంద్రబాబు అమలు చేస్తున్న కుట్రపూరిత పథకాన్ని వివరించారు. '1. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీల్లో ఉప ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది మొదలు పోలీసుల అరాచకాలు పెరిగిపోయాయి. వందలమంది వైసీపీ, నాయకులను కార్యకర్తలను బైండోవర్ చేశారు. తమ జీవితంలో ఎప్పుడూ పోలీస్‌స్టేషన్ గడపతొక్కని వారిని, ఎలాంటి కేసులు లేనివారిని కూడా బైండోవర్ చేసి, వైసీపీ తరఫున పనిచేస్తున్నవారిని, ప్రచారంచేస్తున్న వారిని పోలీసులను ఉపయోగించుకుంటూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. ఇది ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. 2. ఎన్నికల్లో భయాన్ని నింపడానికి ఆగస్టు 5న పులివెందులలో ఓ వివాహానికి హాజరైన వైయస్సార్‌సీపీ నాయకులపై టీడీపీ గ్యాంగులు దాడిచేశాయి. ఈ ఘటనలో అమరేష్‌రెడ్డి, సైదాపురం సురేష్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. అడ్డుకోబోయిన పెళ్లివారిని, శ్రీకాంత్, నాగేశ్, తన్మోహన్ రెడ్డి తదితరులపైనా దాడికిదిగారు. ఈ ఎన్నికల్లో వైసీపీ తరఫున పనిచేస్తే ఇలానే దాడులు చేస్తామంటూ హెచ్చరికగా దీనికి పాల్పడ్డారు. 3. ఆగస్టు6న ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న బీసీ యాదవ సామాజికవర్గానికి చెందిన వైసీపీ MLC రమేష్ యాదవ్, వైసీపీ నాయకుడు వేల్పుల రామలింగారెడ్డిలను హత్యచేయడమే లక్ష్యంగా నల్లగొండువారిపల్లెవద్ద వారు ప్రయాణిస్తున్న కారుపై టీడీపీ గ్యాంగులు కర్రలు,రాళ్లు, రాడ్లతో దాడిచేసి, వీరిని తీవ్రంగా గాయపరిచారు. కారును బద్దలు కొట్టారు. పెట్రోల్ పోసి ఆ కారుకు నిప్పంటించే ప్రయత్నంకూడా చేశారు. రమేష్ యాదవ్‌కు గాయాలుకాగా, తీవ్రగాయాలతో రక్తం ఓడుతున్న వేల్పుల రామలింగారెడ్డిని ఆస్పత్రిలో చేర్పించారు. లా అండ్ ఆర్డర్ కాపాడాల్సిన పోలీసులు పూర్తిగా ప్రేక్షకపాత్ర వహించారు. వైసీపీ నాయకులెవ్వరినీ పల్లెల్లో తిరగనీయకూడదని, ఒకవేళ అలా చేస్తే ఈరకంగా దాడులు చేస్తామన్న సంకేతాలు ఇవ్వడానికే టీడీపీ గ్యాంగులతో ఈ దారుణాలకు ఒడిగట్టారు. 4. తప్పు చేసిన వారిని అరెస్టులు చేయాల్సింది పోయి, ఆగస్టు 6, మధ్యాహ్నం 3.30గంటలకు వైసీపీ నాయకులపై తప్పుడు కేసు పెట్టారు. ఎమ్మెల్సీ రమేష్ యాదవ్, వేల్పుల రామలింగారెడ్డిపై దాడిచేసిన వారిలో ఒక్కరిని కూడా పోలీసులు అరెస్టు చేయకపోగా, జరగని ఘటనను జరిగినట్టుగా ఒక తప్పుడు ఫిర్యాదును సృష్టించి, దాని ఆధారంగా బాధితుడైన వేల్పుల రాము సహా మరొక 50 మందిని నిందితులుగా పేర్కొంటూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం కేసుపెట్టారు. ఈ తప్పుడు కేసును వాడుకుని, ఇప్పటికే పలు అరెస్టులు చేశారు. పోలింగ్ రోజున మరింతమంది వైసీపీ నాయకులు, కార్యకర్తలను నిర్బంధించే కుట్రను అమలు చేస్తున్నారు. 5. ఆగస్టు8, వైసీపీకి చెందిన ఒక నాయకుడ్ని బెదిరించి, భయపెట్టి, ప్రలోభపెట్టి, తమవైపు లాక్కుని, అలా పార్టీ మారిన వ్యక్తి నుంచి తప్పుడు ఫిర్యాదు తీసుకుని, తప్పుడు కేసుపెట్టి, దాని ఆధారంగా వైసీపీకి చెందిన రాఘవరెడ్డి, గంగాధరరెడ్డి, వైయస్.భాస్కర్‌రెడ్డి, దేవిరెడ్డి శివశంకరరెడ్డిలకు నోటీసులు జారీచేశారు. 6. ఆగస్టు8: అధికారపార్టీతో చేతులు కలిపిన అధికారులు, వైసీపీ ఓట్లను తగ్గించేందుకు పల్లెల పోలింగ్ బూత్‌లను ఆ గ్రామాల్లో కాకుండా పక్క గ్రామాలకు మార్చారు. ఓటు వేయాలంటే రెండు గ్రామాల ప్రజలు 2 కి.మీ, మరో రెండు గ్రామాల ప్రజలు 4 కి.మీ దూరం వెళ్లాల్సి ఉంటుంది. పులివెందుల జడ్పీటీసీలో 10,601 ఓట్లు ఉంటే అందులో దాదాపు4వేల మంది ఓటర్లను, పక్కా వైసీపీకి చెందిన గ్రామాలకు చెందినవారిని ఈ రకంగా ఇబ్బందిపెట్టి, వీళ్లు ఓటేయడానికి వెళ్లే క్రమంలో వారిని వెళ్లనివ్వకుండా బెదిరించడం, భయపెట్టడ్డం, భౌతిక దాడులకు దిగడం, ఓటు వేయనీయకుండా అడ్డుకుని, తద్వారా ఓటింగ్‌ను తగ్గించడం, బూత్‌లను ఆక్రమించుకుని రిగ్గింగ్‌కు పాల్పడ్డం, చంద్రబాబు ఈ మాదిరి కుట్ర చేస్తున్నారు.

# ఏ ఓటర్ పేరును జాబితా నుంచి తొలగించబోం..!

(మొదటి పేజీ తరువాయి)


ఆరోపణలను తిరస్కరిస్తూ.. అర్హత ఉన్న ఏ ఓటరు పేరును జాబితా నుంచి తొలగించబోమని పేర్కొంది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాంపెయిన్‌పై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. పలు రాష్ట్రాల్లోని ఓటర్ల జాబితా నుంచి 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించారని ఆరోపణలు రాగా.. సుప్రీం ఎన్నికల సంఘాన్ని సమాధానం చెప్పాలని ఆదేశించింది.

# ప్రాణాలు పణంగా పెట్టి శత్రువులను హతమార్చాం: ఉపేంద్ర ద్వివేది

**తొలి అక్షరం/ఢిల్లీ: ఆగస్ట్ 10:** ఆపరేషన్ సిందూర్ తో పాక్ కు చెక్ పెట్టామని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. కేంద్ర ప్రభుత్వం త్రివిధ దళాలకు ఫ్రీ హ్యాండ్ ఇచ్చిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. శత్రువు కదలికలు ఎలా ఉండబోతున్నాయో.. తాము ఏం చేయబోతున్నామో తమకు తెలియదు. దీనినే గ్రే జోన్ అంటారు. ఈ గ్రేజోన్‌లో ఉన్నప్పటికీ ప్రాణాలు పణంగా పెట్టి శత్రువులను హతమార్చామని తెలియజేశారు. ధ్వంసం చేసిన 9 ఉగ్రస్థావరాల్లో 7 స్థావరాలను ముందే టార్గెట్ చేశామని ఆర్మీ చీఫ్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు.


# ఘనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు

● కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 10:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్ లో నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్ ఆధ్వర్యంలో నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నర్సంపేట టీపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి కి కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇదునూరి సాయికృష్ణ,నర్సంపేట కోర్టు ఏ జి పి అడ్వకేట్ బండి శివకుమార్ రామలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి,మండల ఉపాధ్యక్షులు గరికపాటి హన్మంత్ రావు పోలిశెట్టి బాను మండలకాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్లు ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమల్ మాదటి శ్రీనివాస్ కోశాధికారి కొల్లి సుబ్బారెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు తాటిపత్రి నాగేంద్రమ్మ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ మార్కెట్ డైరెక్టర్ లు రావుల మహిపాల్ రెడ్డి దుదిమెట్ల కొమురయ్య దొడ్డ విజయ్ తాల్లూరి నర్సింహా స్వామీ కునూసోత్ నైజాం బొమ్మెరా బోయిన రమేష్ కొత్తపెల్లి రత్నంకిసాన్ సెల్ అధ్యక్షులు గై లక్ష్మణ్ సోషల్ మీడియా కన్వీనర్ రావుల తిరుపతి రెడ్డిమహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రామరపు శిరీష-రాము హనుమాన్ దేవాలయం కమిటీ చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, మైనారిటీ నాయకులు షేక్ షబ్బీర్ మహ్మద్ అన్వర్ అఫ్జల్ షేక్ యాకుబ్ పాషా యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, ఇదునూరి దిలీప్ రావుల రాజు, బాధవత్ సూర్య నరేష్ ఇదునూరి ప్రభాకర్ మెర్గు విజయ్ నేతుల సారంగం బానోత్ శ్రీకాంత్, బోడ శ్రీకాంత్,బొడ్డుపల్లి యాదగిరి,ఎడ్ల వెంకన్న మోట%శీ% కిట్టు రామరపులింగయ్య దుర్గాల అశోక్ రవి వెంకటాచలం ఇండ్ల రవి గుంటుపల్లి ప్రభాకర్ రావు రమేష్ మూసిన సారయ్య ముసిన శ్రీనివాస్ కక్కెర్ల నాగయ్య పొట్లపెల్లి వీరాస్వామి సుంకర బోయిన రాజశేఖర్ కదురు జగన్ శివ లాల్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదివారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ కనకదుర్గమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు బీర్ల అయిలయ్యకి ప్రత్యేక స్వాగతం పలికి,దర్శనం అనంతరం ప్రత్యేక ఆశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు అమ్మవారి ప్రసాదాన్ని బీర్ల అయిలయ్యకి అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు బీర్ల అయిలయ్య తెలిపారు.

# వర్షం కురుస్తున్న వనభోజనాలకు వెళ్ళిన పల్లెర్ల గ్రామస్తులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామంలో శ్రావణవాసం సందర్భంగా ఆదివారం రోజున గ్రామ దేవతలను పూజించి వనభోజనాలు చేశారు. వారు మాట్లాడుతూ అలా పూర్వం మహర్షులు ఆచరించిన శ్రావణమాసం సందర్భంగా ఇప్పటికీ వనభోజనాలు ఏర్పాటు చేసుకుంటున్నాం. నలుగురితో కలిసి ఆనందిస్తున్నాం. ఆధ్యాత్మిక చింతనతో పాటు ఆనందం ఆరోగ్యం సందేశాన్ని వనభోజనాలు మనకు చాటి చెబుతున్నాయి. దేశ సంస్కృతి సాంప్రదాయాలను హైందవ ధర్మ మార్గాన్ని అనుసరించి అనాదిగా వస్తున్న దీనినే శ్రావణమాసం వనభోజనాలుగా పిలుస్తున్నమని తెలిపారు. వర్షంలో కూడా మన సంస్కృతి సాంప్రదాయాలను పాటిస్తున్నాం అని అన్నారు. ఈ వనభోజనాల్లో పాల్గొన్న ఎడ్ల సాయిబాబ అనిత దంపతులు, కొమ్ము రమేష్ అనిత, కొమ్ము మచ్చగిరి అనిత, కొమ్ము రాజు సుచరిత, తదితరులు వనభోజనాలులో పాల్గొన్నారు.

# శ్రీనివాస్ రెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలోని ఒకటవ వార్డు కౌన్సిలర్ చింతలఫణి సునీత శ్రీనివాస్ రెడ్డిభర్త చింతలఫణీ శ్రీనివాస్ రెడ్డి వర్షం కురుస్తున్న సమయంలో అత్యవసరం పైన ద్విచక్ర వావానంపై వస్తున్న సందర్భంలో ద్విచక్ర వావానం అదుపుతప్పి పడటంతో గాయాలైనాయి. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శ్రీనివాస్ రెడ్డి గృహానికి చేరుకుని పరామర్శించారు. సంఘటన జరిగిన విదానాన్ని అడిగి తెలుసుని ఆధైర్యపడవద్దనీ ధైర్యాన్ని అందించారు. వీరివెంటా దొనకొండ కృష్ణ, ఎండీ బాబా, కట్టెకొమ్ముల సాగర్ రెడ్డి, భాను, యాదగిరి, కాసుల భాస్కర్, తదితరులు ఉన్నారు



# పెన్షన్ దారులారా పెన్షన్ పెంపు కోసం ఆలేరుకు తరలిరండి

**13న ఆలేరులో చేయూత పెన్షన్ దారుల నియోజకవర్గ సదస్సు**

**ముఖ్య అతిథిగా హాజరు కానున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆలేరు మండలం పటేల్ గూడెం గ్రామంలో పెన్షన్ దారులతో ప్రచార సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విఎచ్పియస్ ఎమ్మార్పియస్ ఎంఎస్పీ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జీ బిర్రు మహేందర్ మాదిగ హాజరై మాట్లాడుతూ ఈనెల 13వ తారీఖున పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ పెన్షన్లు పెంచాలనే డిమాండ్తో జరుగబోతున్న చేయూత పెన్షన్ దారుల నియోజకవర్గ సదస్సుకు ఆలేరు నియోజకవర్గ కేంద్రానికి విచ్చేస్తున్నారు. కావున ఆలేరు నియోజకవర్గంలో ఉన్నటువంటి వృద్ధులు వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు గీత కార్మిక నేత కార్మిక బీడీ కార్మిక పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని మహాగర్జన జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈకార్యక్రమంలోఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, విఎచ్పియస్ జిల్లా కో కన్వీనర్ లోడి ధనుంజయ్య గౌడ్, విఎచ్పియస్ మండల నాయకులు బండ జహంగీర్,మామిడాల రాములు, నల్లమాస సీతారామాయ్య గౌడ్,ఏవితే రాములు,గ్యార కుమార స్వామి మాదిగ,బంద్రు సత్తయ్య, మంత్రి అంజమ్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్ కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** ఇబ్రహీంపూర్ మాజీ సర్పంచ్ ఎడ్ల నీరజ-అమరేందర్ రెడ్డి కుమారుని వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులు ఆశీర్వదించిన కల్లూరి రాంచంద్రా రెడ్డి,దత్తాయపల్లి ఎంపిటిసి గిద్దె కరుణాకర్, ఉపసర్పంచ్ గొప్ప సిద్ధారెడ్డి,మన్నె తిరుపతిరెడ్డి, గొప్ప విజయసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బండ చంద్రమ్మ పార్ధివదేహానికీ నివాళులు

**అర్పించిన బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు గుదే మదుసుదన్ యాదవ్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం పొడిచేడు గ్రామ వాస్తవ్యులు మోత్కూర్ మండల బిజెపి కార్యదర్శి బండ నరసింహ అమ్మ బండ చంద్రమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. వారి పార్థివ దేహానికి మండల బిజెపి అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్ పూలమాలవేసి నివాళు లర్పించడం జరిగింది. వారితోపాటు పాటు బిజెపి మండల ఉపాధ్యక్షుడు గుంటి సతీష్, లేల్లాల బాల నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండలో తాజా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదినోత్సవం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తాజామాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పట్టణ అధ్యక్షులు మహమ్మద్ అప్రోచ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీటిసి జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి,మాజీ సర్పంచులు వంగాల బిక్షపతి గౌడ్, కాసుల కృష్ణ, కొంతం శ్రీనివాస్, గంగారం రమేష్, రామహరి, రమేష్, ఎంపీటీసీలు మోటే నరసింహ, చేగురి గోపాల్, నాయకులు కొండూరు వెంకటేష్, గంగా దారి ఆశయ్య, కాటేపల్లి వెంకులు, ఈతప్ప మల్లేష్,యూత్ అధ్యక్షులు పల్సం రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎడవెల్లి శాంతి కుమార్, మన్నె ప్రకాష్ రెడ్డి,కళ్లెం మారయ్య, పైళ్ల మల్లారెడ్డి, పబ్బు స్వామి, సోమనబోయిన రమేష్, ఐటి పాముల సత్యనారాయణ, సోలిపురం దేవేందర్ రెడ్డి, పోలేపాక బిక్షపతి,పబ్బు వెంకటరమణ, పోలెపాక సత్యనారాయణ, నాన్నమాల ఉప్పలయ్య, మల్లం కిష్టయ్య, చెవ్వ వెంకటేష్, మల్లం నరేష్, కడవేరు యాదగిరి, గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగే లింగస్వామి, నరసింహారెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, దుబ్బ నరేష్,బుగ్గ మల్లేశం, కాశమాల శేఖర్, కందారపు సురేష్, మర్రి వెంకన్న, ఉలిపే పాండు, బత్తిని శేఖర్, బల్గురి నరేష్ రెడ్డి,కోనపూరి శ్రీశైలం, ఆలకుంట్ల రాజు,కొమురయ్య, పల్లెర్ల రామచందర్, నరేందర్ రెడ్డి, పిట్టల కుమార్,బూడిద పాపయ్య,గట్టు పాపయ్య, గోపగోని నవీన్, బూడిద స్వామి, పల్లె శ్రీశైలం,చేగూరి నరసింహ, బొల్లారం జాంగిర్, శంకర్ రెడ్డి, ఉక్కుర్తి యాదయ్య, బరిశెట్టి పద్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు రంజిత్ రెడ్డి

**-మార్కెట్ చైర్మన్ హరీష్ రెడ్డి**




**తొలి అక్షరం/నెక్కొండ ఆగస్టు 10:** వరంగల్ జిల్లా నెక్కొండ పట్టణానికి చెందిన వడ్డే సాంబయ్య కుమారుడు దిలీప్ కుమార్ -ప్రీతి ల వివాహానికి (ఆశాల పెళ్లి కుచన ఫంక్షన్ హాల్ )హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు సొంటి రెడ్డిరంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి , మండల కాంగ్రెస్ మూసిన శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,నాయకులు సంగని వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# నూతన దంపతులను ఆశీర్వదించిన క్లాస్మేట్ మిత్రులు



**తొలి అక్షరం/నెక్కొండ,ఆగస్టు10:** నెక్కొండ మండల కేంద్రానికి చెందిన ఎస్ఎస్సి క్లాస్మేట్ మిత్రుడు నెక్కొండకు చెందిన వడ్డే సాంబయ్య - హైమావతి దంపతుల కుమారుడు దిలీప్- ప్రీతి ల వివాహము ఆశాలపల్లి గ్రామం లోని కూచన గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లోజరిగింది. ఈ వివాహ మహోత్సవ కార్యక్రమానికి ఎస్ఎస్సి క్లాస్మేట్ మిత్రులు పెండ్యాల హరిప్రసాద్,తోట కృష్ణ, కొమ్ము రాజేందర్,తాళ్లూరి నరసింహస్వామి,ఇండ్ల రవీందర్,ఎండి. హఫీజ్ పాష, వడ్డేబోయిన వెంకటరమణ, చీకటి రవికుమార్,పుట్టపాక యాదగిరి, బాలు,గొలుసు లక్ష్మయ్య లు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.


# మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కుమారుడి వివాహానికి హాజరైన మంత్రులు ఎమ్మెల్యేలు





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** విజయవాడ మంగళగిరిలో జరిగిన నల్లగొండ జిల్లా మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్)కుమారుడు ప్రసన్న కుమార్ రెడ్డి వివాహానికి తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి,పోంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,వాకిటి శ్రీహరి,ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , నకేరకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలతో కలిసి దంపతులను ఆశీర్వదించిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.

# నూతన వధువరులను ఆశీర్వదించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే, డిసిసిబి మాజీ చైర్మన్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామానికి చెందిన తోటకూరి బిక్షపతి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు తాజామాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత , మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్ర రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివిధ వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్





**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** యాదాద్రి ఆలేరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బూడిద బిక్షమయ్య గౌడ్ ఆదివారం రోజున వివిధ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించి నారు. వీరివెంటా బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సాయం చిన్నదే కావొచ్చు... కానీ ఆ సాయం ఒక ఆడబిడ్డ జీవితాన్ని మార్చేసింది




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో 2021 కరోనా సమయంలో తండ్రిని కోల్పోయిన అనాథలుగా మారిన ముగ్గురు పిల్లలు(ఇద్దరు అబ్బాయిలు,ఒక అమ్మాయి) విషయం తెలుసుకున్న తీన్మార్ మల్లన్న వెంటనే ఆ కుటుంబాన్ని సందర్శించి బాధిత కుటుంబాన్నీ ఓదార్చి పిల్లల పేరు మీద లక్ష రూ.లు ఫిక్స్ డిపాజిట్ చేయించిన మల్లన్న.నేడు ఆ అమ్మాయి పెళ్లి క్యూ న్యూస్ ఆఫీసులో మల్లన్నని కలిసి పెళ్ళిపత్రిక ఇస్తుండగా తాను చేసిన సాయాన్ని గుర్తు చేసుకున్న మల్లన్న.

## నూతన వధు వరులను ఆశీర్వదించిన తాజా మాజీ జడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు( ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన లోడి భారతమ్మ యాదయ్య గౌడ్ కుమారుడు లోడి నరేష్ గౌడ్ వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తాజా మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా మరియు తాజా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి వార్డ్ మెంబర్ సోలి పురం నరసింహారెడ్డి మరియు ఘర్షకోట శ్రీనివాస్ లోడి యాదయ్య పాల్గొన్నారు

## అక్కంపల్లి నుండి వలిగొండకు వచ్చే మూలమలుపులో ప్రమాద కర గుంత

**తొలి అక్షరం/వలిగొండ,ఆగస్ట్10:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం అక్కంపల్లి గ్రామ స్టేజీ నుండి వలిగొండకు వచ్చే మూలమలుపులో పెద్ద ప్రమాదకరమైన గుంత. వర్షాల వల్ల భారీ వాహనాల వల్ల గుంత ఏర్పడ్డాది. అది తక్షణమే ఆర్ అండ్ బి అధికారులుగాని, భువనగిరి ఎమ్మెల్యే అధికారులను ఆదేశించి ఆ రోడ్డుకు మరమత్తులు చేయించాలని వాహనాదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలియని వాళ్లు వాహనాలు చూడకుండా వెళ్ళినచో ఆ ప్రమాదకరమైన గుంతలో పడితే ప్రాణాలకే ప్రమాదమని వాహనాదారులు బైకులు నడిపే వాళ్లు ఇబ్బందులు పడుతున్నారు.



# అంగరంగ వైభవంగా బోనాల జాతర

**విద్యుత్ కాంతులతో ముత్యాలమ్మ ఆలయం**

**పాడిపంటలు సల్లంగా చూడు ముత్యాలమ్మ తల్లి**



**తొలి అక్షరం/నర్సింహులపేట ఆగస్టు 10వ:** మండల కేంద్రంలో అంగరంగ వైభవంగా బోనాల పండుగను గ్రామ ప్రజలు అందరు కలిసి జరుపుకున్నారు. బోనాల పండుగ శ్రావణ మాసంలో నరసింహుల పేట మండల కేంద్రంలో తోపాటు వివిధ గ్రామాలో జరుపుకోవడం ఈగ్రామంలో విశేషం. గ్రామ బొడ్రాయి వద్ద ఉదయం పూజలు, అమ్మవార్లకు ధూప,దీప నైవేద్యాలను . గ్రామాల్లో గ్రామదేవతలు దుర్గమ్మ, ఎల్లమ్మ, పోశమ్మ, మైసమ్మమ్మ, నల్లపోచమ్మ, కట్టమైసమ్మ, పెద్దమ్మ, ముత్యాలమ్మ, మహంకాళమ్మ, మారెమ్మ, పోలేరమ్మలను గ్రామాలల్లో భక్తులు దేవాలయల్లో కొలువుంచుకొన ప్రత్యేక పూజలు చేసినారు.బోనం అంటే భోజనం. జానపదులు తమకు ఇష్టమైన నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పించడమే బోనం. వండిన అన్నంతో పాటు పాలు, బెల్లం, కొన్ని మార్లు ఉల్లిపాయలతో కూడిన బోనాన్ని అమ్మవారికి సమర్పిస్తారు.గ్రామాలో గ్రామదేవతల ఆలయాలన్నీ మామిడి కొమ్మలు, అరటి మండలు, దీపాల కాంతులతో అలంకరిస్తారు. అమ్మవారికి బోనం వండడానికి ఎక్కువగా మట్టి కుండలే వాడుతుంటారు. కొత్తకుండను తెచ్చి, కట్టెల పొయ్యి మీద బోనం వండడం ఆనవాయితీ. బోనం వండిన తరువాత బోనం కుండను శుభ్రం చేసి సున్నం రాసి, పసుపు,కుంకుమలతో అలంకరిస్తారు. తరువాత బోనం కుండ మీద దీపం కంచుడు పెట్టి దాని చుట్టూ పూలమాలను అలకరించి వేప కొమ్మలను బోనానికి పెడతారు.మహిళలు ఉరేంగింపుగా తీసుకువచ్చిన బోనాన్ని దేవాలయ ప్రాంగణం ముందు రాసిగా పోస్తారు. దాన్నే రతి అని పిలుస్తారు. రతి మీద కుంకుమ, పసుపు చల్లి అమ్మవారికి బోనం నైవేద్యాన్ని సమర్పించి భక్తులు మెక్కులు, ముడుపులు చెల్లించుకుంటారు.సాయంత్రం మహిళలంతా కలిసి బోనాలను ఎత్తుకొని డప్పు వాయి ద్యాలతో, డీజియుతో బొడ్రాయి చుట్టూ తిరిగి గ్రామ దేవతకు పూజలు చేసినారు. ఈ సంవత్సరము బోనాల పండుగ చాలా ఆనందంగా ఉంది అంటూ గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అధికారులు తెలిపారు. ఎంపీడీవో పి రాధిక. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దసురు నాయక్. గ్రామ పార్టీ అధ్యక్షులు రజనీకాంత్ రెడ్డి. వెన్నం రవీందర్ రెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి ఎర్రనాగి రమేష్. మండల యూత్ అధ్యక్షులు పొన్నం డోర్నకల్ యూత్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్. కాశ యాకయ్య. గౌని యాదగిరి. అల్వాల శ్రీనివాస్.పంచాయతీ కార్యదర్శులు వెంకటేశ్వర్లు. శివకుమార్ ముత్యాలమ్మఅమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు

## దశదినకర్మలో పాల్గొన్న నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య





**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 10:** రామన్నపేట మండలం ఇంద్ర పాలనగరం గ్రామానికి చెందిన పల్లపు యాదయ్య మరియు పందుల పారిజాత అనారోగ్యంతో మరణించగా వారి యొక్క దశదినకర్మ కార్యక్రమాలు వారి ఇంటి వద్ద నిర్వహించగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం గ్రామ శాఖ అధ్యక్షుడు గర్దాస్ విక్రమ్ కార్యదర్శి రవ్వ నరసింహ నాయకులు సింగన బోయిన దశరథ నిమ్మగడ్డ పద్మారావు జెట్టి శివప్రసాద్ ఆవుల శ్రీధర్ బొడ్డుపల్లి రాజు కుచం రమేష్ మద్రి మహేష్ పల్లపు అశోక్ వంగాల సాయికుమార్ గర్దాస్ శ్రీకాంత్ శివ సాయి తదితరులు పాల్గొనడం జరిగింది

## కొత్తగూడెం, లక్ష్మాపురం గ్రామాలలో ఘనంగా బోనాల పండుగ....



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలోని కొత్తగూడెం, లక్ష్మాపురం గ్రామాలలో ఆదివారం రోజు మారెమ్మ, పాపమ్మ గ్రామ దేవతలకు బోనాలు పెట్టి ఘనంగా ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ ఉత్సవాలలో భాగంగా గ్రామ ప్రజలు చెట్ల కిందికి వెళ్ళి అక్కడే గ్రామ దేవతలకు కొత్త కుండల్లో నైవేద్యం వండి బోనాలు అలంకరించి అందరూ సమిష్టిగా ఊరేగింపుగా బయలుదేరి గ్రామ దేవతలకు బోనాలు సమర్పిస్తారు. ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో గుడుల చుట్టూ ఫలహారం బండ్లుగా ప్రదక్షిణ చేయిస్తారు. ఇవి ఈ గ్రామాలలో జరిపే తొలి బోనాలు.



## డ్రైవింగ్ చేసే ప్రతి ఒక్కరికీ పోలీసుల విన్నపం




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** (1)ఈ భూమిపై మరో జన్మ పొందటానికి తల్లి గర్భంలో 9 నెలలు వేచి చూడాలి.(2)నడవడానికి 2 సంవత్సరాలు.(3)స్కూల్ కి వెళ్ళడానికి 3 సంవత్సరాలు.(4)ఓటు హక్కుకై 18 సంవత్సరాలు.(5)ఉద్యోగం కోసం 25 సంవత్సరాలు.(6) పెళ్ళికోసం 25నుండి 30 సంవత్సరాలు... ఇలా ఎన్నో సందర్భాలలో (వెయిట్) వేచి ఉంటాము.కానీ...ఓవర్ టేక్ చేసే సమయంలో.. వాహనాలు నడుపుతున్నపుడు, 30 సెకన్లు కూడా ఆగలేక పోతున్నాము. తర్వాత తప్పిపోయి ఏమన్నా యాక్సిడెంట్ అయితే హాస్పిటల్ లో గంటలు, రోజులు, వారాలు, నెలలు, అవసరమైతే సంవత్సరాలు కూడా కోలుకోలేని పరిస్థితి...కొన్ని సెకన్ల గడబిడ ఎంత భయంకరమైన పరిణామాలు ఎదుర్కొంటున్నారో ఆలోచించండి.ముందు వెళ్ళేవారు వెళ్ళనీ.. వెనకాల హాయిగా వెళ్ళిపో.. దయచేసి సరైన వేగం, సరైన దిశలో ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ..హెల్మెట్ వాడుతూ.. వాహనాలు నియంత్రణలో ఉంచుకొని నడపండి. మరియు సురక్షితంగా మీ గమ్యాన్ని చేరుకోండి.మీ కోసం, మీ యొక్క కుటుంబ సభ్యులు, పిల్లలు మీ ఇంటి వద్ద ఎదురు చూస్తుంటారని మరవకండి..జాగ్రత్తగా వెళ్ళండి..

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తొలి అక్షరం/వలిగొండ,ఆగస్టు10:**వలిగొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్ రెడ్డి,పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అఫ్రోజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పీటీసీ, జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కేశిరెడ్డి జనార్దన్ రెడ్డి,మాజీ సర్పంచులు వంగాల భిక్షపతి గౌడ్, కాసుల కృష్ణ, కొంతం శ్రీనివాస్, గంగారం రమేష్, రామహరి, రమేష్, ఎంపీటీసీలు మోటే నరసింహ, చేగురి గోపాల్, యూత్ అధ్యక్షుడు పల్సం రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఎడవెల్లి శాంతి కుమార్, మరియు పలువురు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ కరాటేలో షాద్ నగర్ బుడోఖాన్ విద్యార్థుల ప్రతిభ

**అంతర్జాతీయ స్థాయిలో మెరిసిన యాదవ్ బుడోఖాన్ కరాటే విద్యార్థులు**

**కర్ణాటక షిమోగాలో రెండు రోజుల పాటు కరాటే పోటీలు**

**యాదవ బుడోకాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ ను అభినందించిన నిర్వాహకులు**

**బంగారు వెండి,రజత పతకాలు సాధించిన విద్యార్థులు**




**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 10:** కర్ణాటక షిమోగో నెహ్రూ ఇండోర్ స్టేడియంలో మౌలే షోటోకాన్ కరాటే ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 6వ అంతర్జాతీయ స్థాయి ఓపెన్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీల్లో షాద్ నగర్ కు చెందిన యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. రెండు రోజులపాటు జరిగిన ఈ పోటీల్లో 7 బంగారు, 1 వెండి, 5 రజత పతకాలు సాధించారని, యాదవ్ బుడోకాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ యాదవ్ తెలిపారు. ఈ పోటీల్లో బద్రి నారాయణ, హరీష్, గోకుల్ నందన్, రిషికేష్, వియన్, వెదన్స్, దేవ్ మదేశ్, ఇమ్మానుల్, హరికృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్స్ అందుకున్నారు. అంతర్జాతీయ కరాటే పోటీల్లో మెడల్స్ సాధించిన విద్యార్థులు,యాదవ బుడోకాన్ కరాటే క్లబ్ డిప్యూటీ గ్రాండ్ మాస్టర్ సాయినాథ్ ను కర్ణాటక మాజీ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ ఈశ్వరప్ప, ప్రైమరీ, సెకండరీ ఎడ్యుకేషనల్ మినిస్టర్ బంగారప్ప, ఎంపీ రాఘవేంద్ర, ఎమ్మెల్యే చిన్న బసప్ప, చీఫ్ ఇన్స్ట్రక్టర్ షోటోకాన్ వరల్డ్ కరాటే ఫౌండర్ మౌలే, సినీ నటుడు సుమన్, నిర్వాహకుడు వినోద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ వినయ్ కుమార్ మరియు హర్షిక తదితరులు పాల్గొన్నారు.



# బీసీ 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించకుండా, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మాట్లాడుతున్న బిజెపిని గద్దెదించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలులో నిర్లక్ష్యంగా వ్యవహరించడమే కాకుండా అమలుకు చట్టం చేయకుండా వాటికి వ్యతిరేకంగా మాట్లాడుతున్న బిజెపిపై సామాజిక వర్గాలు, మరియు అది అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై దేశ ప్రజలందరూ చైతన్యమై ఢిల్లీ గద్దె దించాలని ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మేడ్చల్ మల్కాజిగిరి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సబిత కుమారుని వివాహంలో పాల్గొన్న అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్, మల్లు లక్ష్మి , రాష్ట్ర నాయకులు జి రాములులతో కలిసి ఆయన మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా పార్లమెంట్లో రాజ్యాంగ సవరణ చేయకుండా నిర్లక్ష్యంతో బీసీల పట్ల వ్యతిరేక భావంతో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన తీర్మానం చేసినప్పటికి బీసీ రిజర్వేషన్ బిల్లుపై తీవ్ర వ్యతిరేకంగా మాట్లాడడం బీసీల పట్ల బిజెపికి ఉన్న చిత్తశుద్ధిని రుజువు చేస్తుందన్నారు. మరో వైపు గవర్నర్ అధీనంలో ఉన్న బిల్లుపై వెంటనే సంతకం చేయాలని డిమాండ్ చేశారు. గవర్నర్ బీజేపీకి తలొగ్గి బిల్లుపై నిర్ణయం తీసుకోవడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో బిజెపి నుండి గెలిచిన 8 మంది ఎంపీలు పార్లమెంట్లో నోరు మెదకపోవడం దుర్మార్గమని ఆయన అన్నారు. పైగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేది లేదంటూ కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ మాట్లాడటం సిగ్గుమాలిన చర్య అని వెంటనే బీసీలకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీహార్ లో జరుగుతున్న ఎన్నికల్లో పెద్ద ఎత్తున నకిలీ ఓటర్లను సృష్టించి అధికారంలోకి వచ్చేందుకు రాజ్యాంగ హక్కులను బిజెపి నాయకులు ఉల్లంఘిస్తున్నారని ఇది దేశ సార్వభౌమత్వానికి వ్యతిరేకమన్నారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లపై మనువాద భావాజాలంతో వ్యతిరేకిస్తున్న బిజెపిని గద్దె దించడమే దేశంలో ఉన్న ప్రజల తక్షణ కర్తవ్యమని ఆయన పిలుపునిచ్చారు.సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి. జహంగీర్, మల్లు లక్ష్మిలు మాట్లాడుతూ బిజెపి అధికారంలో ఉన్న అనేక రాష్ట్రాల్లో దళితులపై, గిరిజనులపై, మైనార్టీలపై, అణగారిన వర్గాల ప్రజలపై పెద్ద ఎత్తున దాడులు దౌర్జన్యాలు చేస్తుందని మనువాద భావాజాలాన్ని ముందుకు తీసుకొచ్చి భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చే కుట్రలు చేస్తుందని దేశంలో అణగారిన వర్గాలకు రిజర్వేషన్లను లేకుండా చేయాలని కుట్ర చేస్తుందని బిజెపి విధానాలను ప్రజలందరూ అర్థం చేసుకొని బిజెపి విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, తప్పట్ల స్కైలాబ్ బాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ , సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, గోకారం మాజీ సర్పంచ్ సిర్పంగి శ్రీరాములు, మండల కమిటీ సభ్యులు కవిడే సురేష్ , నాయకులు వడ్డెబోయిన వెంకటేష్ , వనం రాజు, నారి రామస్వామి, రాపోతు వెంకులు, ఈర్ల రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కుంభం






**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణంలో పర్యటించి ఇటీవల మరణించిన పొలెపాక కొండల్ కుమారుడు కుటుంభాన్ని, ఇటీవల మరణించిన యాట శంకరయ్య కుటుంభాన్ని, పబ్బు అండాలు కుటుంభాన్ని, పోలేపాక నర్సమ్మ కుటుంభాన్ని, రచ్చ శ్రీను కుటుంభాన్ని, ఎగే నవీన్, బత్తిని స్వామి గౌడ్ కుటుంబాలను పరామర్శించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.వీరివెంటా కాంగ్రెసు పార్టీ నాయకులు పాల్గొన్నారు

# ఇది ప్రజాపాలన కాదు ప్రజలను దోపిడీ చేసే పాలన..

- పెంచిన బస్సు చార్జీలు వెంటనే తగ్గించాలి....
- పేద మధ్య తరగతి జీవితాలతో చెలగాటం ఆడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం....
- ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్...

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 10:** రాఖీ పండుగ సందర్భంగా షాద్ నగర్ బస్టాండ్ లో రద్దీగా కనబడుతున్న జనం ఇదే అదునుగా భావించినటువంటి ప్రభుత్వం టికెట్ రేటు పై 50 శాతం పెంచి పేద మరియు మధ్యతరగతి కుటుంబాలపై భారం చూపుతుంది... ఒకపక్క కూలీ చేసుకుంటే కానీ గడవ లేని జీవితాలు ప్రభుత్వాలేమో ఈ విధంగా వాళ్ల దగ్గర నుండి పండగలను ఆదునుగా చేస్కుకొని దోపిడీ చేస్తున్నటువంటి పరిస్థితి.... కాబట్టి వెంటనే పెంచినటువంటి బస్సు చార్జీలను తగ్గించాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేస్తున్నాం...జనాలతో బస్టాండ్ ఫుల్లు... బస్సులు మాత్రం నిల్లు... ప్రజల ఇబ్బందులను అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని విచారం వ్యక్తం చేశారు. అదేవిధంగా ఉచిత బస్సు పతకం పజలకు ఒక శాపంగా




మారింది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలకులను సూటిగా ప్రశ్నిస్తున్నారు.పండగ వేళల్లో ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన ప్రభుత్వం.. కనీస సౌకర్యాలు కల్పించడం లో పూర్తిగా విఫలం అయ్యిందని ఆవేదన వ్యక్తం చేసారు.పండగ సమయాల్లో చార్జీలు పెంచే విషయం లో ఉన్న శ్రద్ద కనీసం ప్రజల సౌకర్యార్థం బస్సులను పెంచక పోగా ఉన్న వాటిలో తగ్గించటం చాలా బాధాకరం గత ప్రభుత్వం తెలంగాణ




రాష్టాన్ని తొమ్మిది సంవత్సరాల ఆరు నెలలు పాలించి తెలంగాణ ఆర్టీసీని అప్పుల ఊబిలో కి నెట్టేసింది.ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఉచిత బస్సు పతకం ద్వారా తెలంగాణ రాష్టాన్ని అదొగతి పాలు చేస్తున్నారు. తెలంగాణ ఆర్టీసీ లో డ్రైవర్ లు లేక.. కండక్టర్లు.. లేక.. సమయానికి బస్సులు లేక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదురుకుంటున్నారు... ఉచిత బస్సు పతకం... లేకున్నా డబ్బులు పెట్టి టికెట్ తీసుకొని అయినా సరే సమయానికి వెళ్లే విదంగా ప్రభుత్వం బస్సులను పెంచాలని... వారు అన్నారు.

## కళాకారులకు డప్పులు టీషర్ట్స్ అందచేసిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు



**తొలి అక్షరం/కేసముద్రం ఆగస్టు 10:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో కేసముద్రం స్టేషన్ లోబోనాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కేసముద్రం కు చెందిన డప్పు కళాకారులకు , కావాల్సిన డబ్బులు టీషర్ట్స్ వారికి పంపించరు ,కాగా ఈ కార్యక్రమం కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరావు, రావుల మురళి సార్ చేతుల మీదు గా పంపిణి చేశారు.

## వివాహానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి...



**తొలి అక్షరం/రామన్నపేట ఆగస్టు 10:** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండల కేంద్రంలోని జెపి గార్డెన్స్ నందు జరిగిన ఔరవాని గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు సిలివేరు పరమేశ్ బావమరిది వివాహ వేడుకకు నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షులు పోషబోయిన మల్లేశంఇంద్రపాలనగరం గ్రామ శాఖ అధ్యక్షులు గర్దాసు విక్రమ్ సోషల్ మీడియా అధ్యక్షులు ఆవుల శ్రీధర్ టిఆర్ఎస్వి నాయకులు జెట్టి శివప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# విద్య ద్వారా నిరక్షరాస్యతను అంతం చేయాలి







### - చెట్లను, అడవులను రక్షించాలి: మంత్రి సీతక్క

**తొలి అక్షరం/ములుగు, ఆగస్టు 10 :** విద్య ద్వారా నిరక్షరాస్యతను అంతం చేయాలని, విద్యార్థులకు విద్య అందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపవచ్చని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.ఆదివారం తాడ్వాయి మండలం మండల తోగు లో నూతనంగా నిర్మించిన పాఠశాలను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి , గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి లతో ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ గుత్తికోయ గూడాలలో చిన్నారులకు విద్య అందించాలని ప్రభుత్వ పాఠశాలలు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం ఆలోచిస్తుందని,ఈ ప్రాంతం అభయ అరణ్యం లో ఉండడం ద్వారా అనుమతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఈ తరుణంలోనే ఈ ప్రాంతంలోని పిల్లలకు విద్యను అందించాలనే సంకల్పంతో పీపుల్ హెల్పింగ్ సెంటర్ ఎన్ జి ఓ సంతోష్ 2020 కరోనా నుంచి ఈ ప్రాంతంలో మాతో కలిసి తమ సేవలను అందిస్తున్నాడని,చక్రవర్తి హాస్పిటల్ యాజమాన్యం గతం సంవత్సరం లో తక్కలపాడు లో స్కూల్ నిర్మించారని, ఈ రోజు ఇక్కడ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని, సహకరించడం చాలా అభినందనీయమని పేర్కొన్నారు.విద్య అందరి ప్రాథమిక హక్కు అని, గిరిజన ప్రాంతాలలో స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో మౌలిక వసతులు కల్పిస్తూ, విద్యను అందించడం జరుగుతుందని అన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మంత్రి, కలెక్టర్ భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ డి ఎస్ పి రవిందర్, చక్రవర్తి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా. తరుణ్ రెడ్డి, మండల అధికారులు, ఎన్ జి ఓ సంతోష్, తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## అనుబంధం అనురాగం ఆప్యాయత ఆత్మవిశ్వాసం కలగలిగిన బంధమే రక్షాబంధన్

### మళ్లీ తండ్రి ప్రేమను దోచుకున్న కన్న కూతురు రిత్విక

### కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి మల్లేష్: రక్షాబంధన్ శుభాకాంక్షలు

**తొలి అక్షరం/కొందుర్గు, ఆగస్టు 10 :** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల్ టేకులపల్లి గ్రామ కుటుంబ సభ్యులు కొందుర్గు మండల కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు మంత్రి మల్లేష్ భార్య మంత్రి మాధవి కురుమ మంత్రి రిత్విక కూతురు రక్షాబంధన్ సందర్భంగా చిన్నారి అమ్మ నాన్న కుటుంబ సభ్యులు అనురాగాలు పంచారు రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆత్మవిశ్వాసం అనురాగం అనుబంధం ఆప్యాయత కలగలిపిన బంధమే రక్షాబంధనం. బంధాలు బంధుత్వలే ముఖ్యమన్నారు మా కూతురు కంటే మాకు ఏది ఎక్కువ కాదని కోరారు.



# శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విరాళాల వెల్లువ



- మాజీ వార్డ్ సభ్యులు గోపాల క్రిష్ణ 51000 విరాళం
- తన పుట్టిన రోజు సందర్బంగా 21000 విరాళం ఇచ్చిన నల్లమోని శ్రీధర్

**తొలి అక్షరం/షాద్ నగర్, ఆగస్టు 10:** దేవాలయ అభివృద్ధి లో భాగంగా తన పుట్టిన రోజు సందర్భంగా నల్లమోని శ్రీధర్ 21000- చెక్ నూ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సిములు కు అందచే సినారు ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఒగ్గు కిషోర్, గంధం ఆనంద్, సాయి ఇశ్వర్ రెడ్డి, భూపల్, శ్రీనివాస చార్యులు,సూరిశెట్టి నర్సిములు, వేముల బాలరాజ్,పులిపాటి విశ్వనాథం పాల్గొన్నారు.



# ఆపరేషన్ సిందూర్- కీలక విషయాలు చెప్పిన చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది



పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ ఉగ్రవాదానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో ఒక కొత్త అధ్యాయమని తెలిపారు చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది. నిఘా నేతృత్వంలోని జరిగిన ఆపరేషన్ అదని చెప్పారు. భారత్ చురుకైన భద్రతా వైఖరిని బలోపేతం చేయడంలో స్వదేశీ సాంకేతికత, సైనిక చర్య పాత్రను ఆపరేషన్ సిందూర్ నొక్కిచెబుతుందని అన్నారు. ఈ మేరకు ఐఐటీ మద్రాస్‌లోని 'అగ్నిశోధ్' – ఇండియన్ ఆర్మీ రీసెర్చ్ సెల్ ను ఇటీవల ప్రారంభించిన ఆయన, పలు వ్యాఖ్యలు చేశారు. ఇది రక్షణ సాంకేతికతలో స్వావలంబన వైపు వేసిన ఒక ముఖ్యమైన అడుగును సూచిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు, విద్యార్థులను ఉద్దేశించి ఆపరేషన్ సిందూర్ అంశంపై జనరల్ ఉపేంద్ర ద్వివేది మాట్లాడారు. ఆ సమయంలో కీలక విషయాలు వెల్లడించారు. "ఆపరేషన్ సిందూర్‌లో మేం చెస్ ఆడాం. శత్రువు తదుపరి కదలిక ఏమి ఉండబోతుందో, మేం ఏమి చేయబోతున్నామో మాకు తెలియదు. దీనిని గ్రే జోన్ అంటారు. గ్రే జోన్ అంటే మనం సంప్రదాయ కార్యకలాపాలకు వెళ్లడం లేదు. మనం చేస్తున్నది సంప్రదాయ ఆపరేషన్ కంటే తక్కువ. మనం చెస్ కదలికలు చేస్తున్నాం. శత్రువు కూడా చెస్ కదలికలు చేస్తున్నాడు. ఎక్కడో మనం వారికి చెక్‌మేట్ ఇస్తున్నాం. ఎక్కడో మన సొంతదాన్ని కోల్పోయే ప్రమాదంతో చంపడానికి వెళ్తున్నాం" అని జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు."ఏప్రిల్ 22న పహల్గాంలో జరిగినది దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. 23వ తేదీన మరుసటి రోజే మేమందరం కూర్చున్నాం. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చాలు చాలు అని చెప్పడం ఇదే మొదటిసారి. ముగ్గురు చీఫ్‌లు ఏదో ఒకటి చేయాలని చాలా స్పష్టంగా ఉన్నారు. 'ఏం చేయాలో మీరే నిర్ణయించుకోండి' అనే స్వేచ్ఛ ఇచ్చారు. మొదటిసారి విశ్వాసం, రాజకీయ దిశానిర్దేశం, రాజకీయ స్పష్టత చూడడం ఇదే. అదే మా మనోధైర్యాన్ని పెంచుతుంది" అని చెప్పారు."25వ తేదీన నార్తర్న్ కమాండ్‌ను సందర్శించాం. అక్కడ మేం తొమ్మిది లక్ష్యాలను నాశనం చేశాం. చాలా మంది ఉగ్రవాదులను మట్టుబెట్టాం. ఏప్రిల్ 29న మేం మొదటిసారి ప్రధానమంత్రిని కలిశాము. ఆపరేషన్ సిందూర్? అనే చిన్న పేరు మొత్తం దేశాన్ని ఎలా కలుపుతుందో ముఖ్యం. అది మొత్తం దేశాన్ని ఉత్తేజపరిచిన విషయం. అందుకే మీరు ఎందుకు ఆగిపోయారని మొత్తం దేశం అడుగుతోంది? దానికి తగినంత సమాధానం ఇచ్చాం" అని జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు.

# ప్రియుడిని ఇంటికి పిలిచి భర్తతో కలిసి హత్య చేసిన మహిళ



**లక్నో:** ఒక మహిళకు పొరుగింటి వ్యక్తితో వివాహేతర సంబంధం ఉన్నది. అయితే ఆ ప్రియుడ్ని తన ఇంటికి ఆమె పిలిచింది. భర్తతో కలిసి దారుణంగా హింసించి హత్య చేసింది. ఈ సమాచారం తెలుసుకున్న పోలీసులు ఆ మహిళ, ఆమె భర్తను అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని సంభాల్‌లో ఈ సంఘటన జరిగింది. రయీస్ అహ్మద్, సితార భార్యాభర్తలు. పొరుగింటికి చెందిన 45 ఏళ్ల అనీష్‌కు సితారతో వివాహేతర సంబంధం ఉన్నది. కాగా, శనివారం రాత్రి అనీష్‌ను తన ఇంటికి రమ్మని సితార పిలిచింది. అక్కడకు వచ్చిన అతడిపై భర్త రయీస్ అహ్మద్‌తో కలిసి దాడి చేసింది. స్క్రూడ్రైవర్‌తో పొడిచి, కటింగ్ ప్లయర్ వంటి పరికరాలతో అతడ్ని హింసించారు. తీవ్ర గాయాలతో అక్కడి నుంచి తప్పించుకుని తన ఇంటికి వచ్చిన అనీష్ ఆ తర్వాత చనిపోయాడు. మరోవైపు అనీష్ మృతిపై అతడి తండ్రి ముస్తాకిమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పొరుగింటి కుటుంబానికి తన కుమారుడు గతంలో ఏడు లక్షలు అప్పు ఇచ్చినట్లు తెలిపాడు. అనీష్‌కు పెళ్లి కుదరడంతో డబ్బు తిరిగి ఇవ్వమని అడిగేందుకు పొరుగింటికి వెళ్లాడని చెప్పాడు. అయితే ఆ దంపతులు దారుణంగా హింసించి తన కుమారుడ్ని హత్య చేశారని ఆరోపించాడు. కాగా, అనీష్ మృతిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అనీష్‌కు సితారతో వివాహేతర సంబంధం ఉన్నట్లు దర్యాప్తులో తెలిసిందని పోలీస్ అధికారి తెలిపారు. ఈ నేపథ్యంలో అనీష్‌ను తన ఇంటికి రప్పించి భర్తతో కలిసి హింసించి హత్య చేసిందని చెప్పారు. భార్యాభర్తలను అరెస్ట్ చేసినట్లు వెల్లడించారు

# డిప్యూటీ సీఎం 2 ఓటరు ఐడీలు కలిగి ఉన్నారన్న తేజస్వి యాదవ్ క్లారిటీ



**బీహార్ :** రాజకీయాలు రోజురోజుకు రసవత్తరంగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ, ఓటరు జాబితా సవరణ విషయంలో మరో కొత్త వివాదం వెలుగులోకి వచ్చింది. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్.. బీహార్ డిప్యూటీ సీఎం, బీజేపీ నేత విజయ్ కుమార్ సిన్హాపైసంచలన ఆరోపణలు చేశారు. విజయ్ సిన్హా రెండు ఓటరు ఐడీ కార్డులుకలిగి ఉన్నారని, ఇది ఎన్నికల కమిషన్ నిబంధనలకు విరుద్ధమని తేజస్వి ఆరోపించారు. ఒక వ్యక్తికి ఒకే ఓటరు ఐడీ ఉండాలని ఎన్నికల కమిషన్ స్పష్టంగా చెబుతోందనే విషయాన్ని గుర్తు చేశారు. రెండు ఓటరు ఐడీలు, రెండు వయసులుతేజస్వి యాదవ్ ఈ రోజు జరిగిన ప్రెస్ మీట్‌లో దీని గురించి ప్రస్తావించారు. డిప్యూటీ సీఎం విజయ్ సిన్హా రెండు ఓటరు ఐడీ కార్డులు కలిగి ఉన్నారని, అవి రెండు వేర్వేరు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఉన్నాయని చెప్పారు. అంతేకాదు, ఈ రెండు కార్డుల్లో సిన్హా వయసు కూడా వేర్వేరుగా ఉందట. బంకీపూర్ సెగ్మెంట్‌లో ఒక ఓటరు ఐడీలో సిన్హా వయసు 60 కాగా, లఖిసరాయ్‌లో మరో ఐడీలో 57 అని ఉందని తేజస్వి వెల్లడించారు. ఇది ఎలా సాధ్యం? సిన్హా రెండు ఐడీల కోసం సంతకం చేశారా? లేక ఎన్నికల కమిషన్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియే మోసమా? అని తేజస్వి ప్రశ్నించారు. రెండు జాబితాల్లో..లఖిసరాయ్ అసెంబ్లీలో ఓటరు ఐడీ నంబర్ 3939337, బంకీపూర్‌లో0853341. జనవరి ఓటరు జాబితాలో బంకీపూర్‌లో సిన్హా పేరు ఉంది. బూత్ లెవెల్ ఆఫీసర్ లఖిసరాయ్‌కి వెళ్లినప్పుడు సంతకం చేశారు. బంకీపూర్‌కి వెళ్లినప్పుడు మళ్లీ సంతకం చేశారు. అందుకే రెండు జాబితాల్లో ఆయన పేరు ఉందని తేజస్వి వివరించారు. ఒకవేళ ఎన్నికల కమిషన్‌ప్రక్రియలో మోసం జరుగుతోందా? లేక డిప్యూటీ సీఎం మోసం చేస్తున్నారా? ఆయనపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని తేజస్వి డిమాండ్ చేశారు. సిన్హా కౌంటర్విజయ్ సిన్హా వెంటనే తేజస్వి ఆరోపణలకు స్పందించారు. మా కుటుంబం గతంలో బంకీపూర్ అసెంబ్లీ ప్రాంతంలో ఉండేది. తన పేరును బంకీపూర్ ఓటరు జాబితా నుంచి తొలగించమని అప్లై చేసినట్లు చెప్పారు. తర్వాత లఖిసరాయ్ జాబితాలో పేరు చేర్చుకున్నట్లు వెల్లడించారు. రెండు జాబితాల్లో తన పేరు ఉన్న విషయం తెలిసిన వెంటనే, బంకీపూర్ నుంచి తొలగించమని అభ్యర్థించినట్లు స్పష్టం చేశారు.

# సహాయక చర్యలకు అడ్డుపడిన వాన వందలాది మంది ఆచూకీ తెలిసేనా



**ఉత్తరాఖండ్:** ఉత్తరాఖండ్‌లో వర్ష బీభత్సం కొనసాగుతోంది. ఉత్తరకాశీలోని ధరాలి లో వరదలో చిక్కుకున్న వారిని రక్షించేందుకు చేపట్టిన రెస్క్యూ ఆపరేషనకు వరుణుడు అంతరాయం కలిగించాడు. దాంతో, ఆరో రోజు సహాయక చర్యలు చేపట్టడంలో తీవ్ర ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దాంతో, వందలాది మంది ఆచూకీ తెలుసుకోవడం గగనంగా మారింది. అయితే.. ఇప్పటివరకూ రెస్క్యూ టీమ్స్ 1,000 మందిని రక్షించాయని ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధాము తెలిపారు. గాయపడిన వాళ్లకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని ఆయన వెల్లడించారు. ఊహించని వరద ప్రవాహం, కొండచరియలు విరిగిపడడంతో ఉత్తరకాశీలోని ధరాలీలో వందలాది మంది గల్లంతయ్యారు. శిథిలాల కింద పలువురు చిక్కుకుపోయారు. జల విలయంతో అల్లాడిపోయిన ఈ ప్రాంతం నుంచి ఐదుగురిని సురక్షింతంగా బయటకుతీసుకొచ్చాయి రెస్క్యూ బృందాలు. వర దధాటికి ఎక్కడికక్కడే చిక్కుకుపోయిన పర్యటకులను కాపాడేందుకు రంగంలోకి దిగిన భారత సైన్యం 33 సైనిక హెలిక్యాప్టర్లను ఉపయోగించి 195 మంది ప్రజలను.. కొండచరియలు విరిగిపడిన చోట చిక్కుకుపోయిన దాదాపు 200 మంది టూరిస్టులను కాపాడిందని సమాచారం. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశామని జిల్లా సమాచారా అధికారి చెబుతున్నారు. హర్సిల్, ముఖ్వాతో పాటుఉ ధరాలిలోని పలు ప్రాంతాల్లో నీళ్లు, విద్యుత్ సరఫరాను పునరుద్ధరించినట్టు ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ బాధ్యతాయుతంగా ప్రవర్తించడం లేదు : మాజీ అంబాసిడర్ ఫాబియన్




**న్యూ ఢిల్లీ :** ఆపరేషన్ సిందూర్‌పై నిరంతరం ప్రశ్నలు లేవనెత్తుతూ ప్రభుత్వంపై విమర్శల దాడి చేస్తున్న కాంగ్రెస్ పార్టీపై మాజీ రాయబారి కేపీ ఫాబియన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతాయుతంగా ప్రవర్తించడం లేదని, విషయాన్ని లోతుగా అర్థం చేసుకోవడం లేదని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్‌పై ఎయిర్‌ఫోర్స్ చీఫ్ ఏపీ సింగ్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ పలు ప్రశ్నలు లేవనెత్తింది. ఈ సందర్భంగా మాజీ దౌత్యవేత్త ఫాబియన్ మాట్లాడుతూ యుద్ధం మూడు నెలల కిందట ముగిసిందన్నారు. ఈ వివాదం పీవోకేను విముక్తి చేయడం కాదని.. ఉగ్రవాదులు ఉపయోగిస్తున్న మౌలిక సదుపాయాలపై సర్జికల్ దాడులు చేయడమే లక్ష్యమన్నారు. పాక్ వెళ్లి అమెరికా దగ్గర గోడు వెల్లబోసుకుందన్నారు. ట్రంప్‌ను ప్రధాని విమర్శించాలని కాంగ్రెస్ అంటోందని.. ఇది దౌత్యపరంగా సరైంది కాదన్నారు. ఓ ప్రభుత్వ అధిపతి.. మరో ప్రభుత్వ అధిపతిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేరన్నారు. పాకిస్తాన్ డీజీఎంవో కాల్పుల విరమణ కోరిన సమయంలో.. దాన్ని పరిశీలిస్తున్నామని భారత్ ప్రకటన విడుదల చేసి ఉండవచ్చన్నారు. భారత నాయకత్వాన్ని సంప్రదించిన తర్వాత భారత డీజీఎంవో అవునని లేదంటే కాదని సమాధానం ఇచ్చి ఉండాలన్నారు. బెంగళూరులో జరిగిన 16వ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎల్ఎం కాత్రే స్మారక ఉపన్యాసం సందర్భంగా మాట్లాడుతూ ఆపరేషన్ సిందూర్ సమయంలో పాక్‌కు చెందిన ఆరు విమానాలను కూల్చివేసినట్లు తెలిపారు. దాదాపు 300 కిలోమీటర్ల దూరం నుంచి టార్గెట్ చేసినట్లు ఎయిర్ చీఫ్ మార్షల్ తెలిపారు. ఈ విజయం భారత వైమానిక దళ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయి అని, మన సైనికుల సామర్థ్యానికి నిదర్శనమని ఆయన అన్నారు. ఎస్-400 రక్షణ వ్యవస్థ గేమ్ చేంజర్ వంటిదని.. పాక్ యుద్ధ విమానాలు, మానవ రహిత విమానాలను ఈ వ్యవస్థ బలంగా ఎదుర్కొందని పేర్కొన్నారు. స్పేస్‌లోకి పాక్ చొరబడే అవకాశం ఉండదన్నారు.

# బీజేపీపై బహిరంగ విమర్శలు అధికార ప్రతినిధి బహిష్కరణ



**జైపూర్:** మాజీ ఉప రాష్ట్రపతి జగదీప్ ధంఖర్, మాజీ గవర్నర్ సత్య పాల్ మాలిక్ పట్ల బీజేపీ వ్యవహరించిన తీరును ఆ పార్టీకి చెందిన అధికార ప్రతినిధి బహిరంగంగా విమర్శించారు. ఈ నేపథ్యంలో ఆ పార్టీ ఆయనపై క్రమశిక్షణ చర్యలు చేట్టింది. ఆరేళ్ల పాటు బీజేపీ నుంచి బహిష్కరించింది. బీజేపీ అధికారంలో ఉన్న రాజస్థాన్‌లో ఈ సంఘటన జరిగింది. ఆ రాష్ట్ర బీజేపీ అధికార ప్రతినిధి కృష్ణ కుమార్ జాను ఇటీవల పార్టీపై తీవ్ర విమర్శలు చేశారు. ఉప రాష్ట్రపతి పదవికి జగదీప్ ధంఖర్ రాజీనామా, ఇటీవల మరణించిన మాజీ గవర్నర్, గతంలో పార్టీ జాతీయ ఉపాధ్యక్షుడిగా వ్యవహరించిన సత్యపాల్ మాలిక్ పట్ల పార్టీ సీనియర్ నేతలు అవమానకరంగా ప్రవర్తించారని ఆయన ఆరోపించారు. వారిద్దరూ జాట్ వర్గానికి చెందినవారని తెలిపారు. బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర ఆఫీస్ బేరర్లను జాను ప్రశ్నించారు. 'సత్యపాల్ మాలిక్‌పై వ్యవహరించిన తీరు సమర్థనీయం కాదు. బీజేపీ నేతలు చేస్తున్నది చాలా విచారకరం' అని అన్నారు. కాగా, ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ నేపథ్యంలో అధికార ప్రతినిధి కృష్ణ కుమార్ జానుపై బీజేపీ క్రమశిక్షణ చర్యలు చేపట్టింది. ఆయనను ఆరేళ్ల పాటు పార్టీ నుంచి బహిష్కరించింది. జాను వ్యాఖ్యలపై వివరణ కోరుతూ జూన్ 20న షో కాజ్ నోటీసు జారీ చేసినట్లు బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ చైర్‌పర్సన్ ఓంకార్ సింగ్ లఖావత్ తెలిపారు. 'తన చర్యలను సమర్థించడంలో ఆయన విఫలమయ్యారు. ఆయనను ఆరు సంవత్సరాలు బహిష్కరించాలని కమిటీ నిర్ణయించింది' అని వెల్లడించారు.

# ఓటర్ లిస్ట్‌లో అక్రమాలు సొంత పార్టీ నేతలపై కర్ణాటక మంత్రి ఫైర్




**బెంగళూరు :** లోక్‌సభ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీ ఇటీవల ఆరోపించిన సంగతి తెలిసిందే. కర్ణాటక లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 16 సీట్లు గెలుస్తుందని ఇంటర్నల్ పోల్స్ అంచనా వేశాయి.. అయితే కాంగ్రెస్‌కు 9 సీట్లు మాత్రమే వచ్చాయని, దీనికి కారణం ఓట్లను చోరీ చేయడమేనని ఆయన ఆరోపించారు. ఈ అంశంపై కర్ణాటక మంత్రి కేఎన్ రాజన్న స్పందిస్తూ.. రాహుల్ గాంధీకి మద్దతు ప్రకటించారు. అదే విధంగా కర్ణాటకలోని సొంత పార్టీ నేతలపై కేఎన్ రాజన్న తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చారు. కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ల జాబితాను తయారు చేశారని రాజన్న పేర్కొన్నారు. మరి ఆ ఓటర్ల జాబితాలో అక్రమాలు జరిగితే.. ఆ సమయంలో ఎవరూ ఎందుకు మాట్లాడలేదు..? ఎందుకు మౌనంగా ఉన్నారని కాంగ్రెస్ నేతలను బహిరంగంగా ప్రశ్నించారు. ఓటర్ లిస్ట్‌లో అవకతవకలు జరగడంతోనే మోదీ మరోసారి ప్రధాని పదవి చేపట్టారన్నారు. ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల ఓటరు జాబితాను మార్చిందనేది 100 శాతం నిజం అని స్పష్టం చేశారు. కర్ణాటకలోని మహదేవపుర నియోజకవర్గంలో మోసం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా తయారు చేసినప్పుడు, దాన్ని పర్యవేక్షించడం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత కదా..? అని ప్రశ్నించారు. ఈ అక్రమాలన్నీ మన కళ్ల ముందే జరిగాయి. అప్పుడు మౌనం వహించడం సిగ్గుచేటు. ఇలాంటి మోసాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అప్రమత్తంగా ఉండాలని, రాహుల్ గాంధీ నాయకత్వంలో పటిష్టంగా పని చేయాలన్నారు. రాజన్న వ్యాఖ్యలు పార్టీలో అంతర్గత చర్చకు దారి తీశాయి. కర్ణాటకలోని మహదేవపుర నియోజకవర్గంలో లక్షకు పైగా నకిలీ ఓటర్లు, నకిలీ చిరునామాలు, బల్క్ ఓటర్లు ఉన్నట్లు కాంగ్రెస్ పార్టీ దర్యాప్తులో తేలింది. బెంగళూరులోని మహదేవపుర అసెంబ్లీ స్థానంలో 6.5 లక్షల ఓట్లలో లక్షకు పైగా ఓట్ల 'దొంగతనం' జరిగింది. కర్ణాటకలోని అనేక బూత్‌లలో వేర్వేరు రాష్ట్రాలలో ఓటు వేసిన సుమారు 11 వేల మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించాం. ఈ ఓటర్ల పేర్లు, జాబితా మా వద్ద ఉంది అని ఇటీవల రాహుల్ గాంధీ పేర్కొన్న సంగతి తెలిసిందే.

# భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు



**శ్రీనగర్ :** జమ్మూకశ్మీర్‌లోని కిష్టావర్ జిల్లాలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొ న్నాయి. భారత భద్రతా బలగాలకు, ఉగ్రవాదులకు మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. కిష్టావర్ జిల్లా దూల్ ఏరియాలో ఉగ్రవాదులు సంచరిస్తున్నట్లు బలగాలకు పక్కా సమాచారం అందింది. ఉగ్రవాదుల కదలికలపై నిఘా పెట్టిన భద్రతా బలగాలు.. ఆ ఏరియాలో కూంబింగ్ నిర్వహించాయి. బలగాల కూంబింగ్‌ను పసిగట్టిన ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. దీంతో అప్రమత్తమైన భద్రతా బలగాలు కూడా కాల్పులు జరిపాయి. బలగాలు, ఉగ్రవాదుల మధ్య భీకరమైన ఎదురుకాల్పులు చోటు చేసుకున్నాయి. ఇద్దరు ఉగ్రవాదులు తలదాచుకున్నట్లు బలగాలు అనుమానిస్తున్నాయి. ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు తమ ఆపరేషన్ కొనసాగుతున్నట్లు ఆర్మీ అధికారులు పేర్కొన్నారు.

# ఈసీ సంచలన నిర్ణయం జాబితా నుంచి 334 పార్టీల తొలగింపు




**న్యూ ఢిల్లీ :** ఎన్నికల సంఘం ఇటీవల బీహార్‌లో చేపట్టిన ఓట్ల తొలగింపు ప్రక్రియ సంచలనంగా మారింది. ఈసీ అన్యాయంగా ఓట్లను తొలగిస్తుందని విపక్షాలు ఆరోపనలు గుప్పించాయి. ఈసీ బీజేపీ అనుబంధ సంఘంగా పనిచేస్తుందని.. అక్రమాలకు పాల్పడు తుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. దీనిపై ఈసీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆధారాలు బయటపెట్టాలని సవాల్ విసిరింది. నకిలీ ఓట్లను తొలగించడమే తమ లక్ష్యమని స్పష్టం చేసింది. ఈ క్రమంలోనే ఈసీ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. 334 గుర్తింపు లేని రాజకీయ పార్టీలపై నిషేధం విధించింది. పన్ను మినహాయింపు వంటి ప్రత్యేక హక్కులు, ప్రయోజనాలను పొందుతున్న ఈ పార్టీలు 2019 నుండి ఎన్నికల్లో పోటీ చేయాలనే తప్పనిసరి షరతును పాటించలేవు. దీంతో ఎన్నికల సంఘం రిజిస్టర్డ్ పార్టీల జాబితా నుండి తొలగించింది. ఈ పార్టీలు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల కు చెందినవి. దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోని సెక్షన్ 29%ూ% నిబంధనల ప్రకారం ఈసీఐలో నమోదు చేసుకుంటాయి. ఈ నిబంధనల ప్రకారం.. సదరు రాజకీయ పార్టీ పన్ను మినహాయింపు వంటి కొన్ని ప్రత్యేక హక్కులు, ప్రయోజనాలను పొందుతుంది. అయితే కొన్ని పార్టీలు 2019 నుండి ఏ లోక్‌సభ లేదా రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంత అసెంబ్లీ లేదా ఉప ఎన్నికలలో పోటీ చేయలేవు. దీంతో స్పెషల్ డ్రైవ్ చేపట్టిన ఈసీ అటువంటి 334 పార్టీలను గుర్తించి జాబితా నుంచి తొలగించింది. రాజకీయ వ్యవస్థలో స్వచ్ఛతను తీసుకురావాలనే లక్ష్యంతోనే ఈ చర్య తీసుకున్నట్లు ఈసీ తెలిపింది. షోకాజ్ నోటీసు జారీ. ఈసీ ఉన్నపళంగా ఈ నిర్ణయం తీసుకోలేదు. గత కొన్నాళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయని పార్టీలను గుర్తించి షోకాజ్ నోటీసు జారీ చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారులను సీఈసీ ఆదేశించింది. ఆ తర్వాత అన్ని వైపుల నుంచి అభిప్రాయాలను తెలుసుకుంది. చివరకు గత ఆరేళ్లుగా 334 పార్టీలు ఒక్క ఎన్నికల్లో కూడా పోటీ చేయలేదని తేల్చి.. జాబితా నుంచి తొలగించింది. 30 రోజుల్లోపు అప్పీల్..ప్రస్తుతం దేశంలో 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్ర పార్టీలు, 2854 గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఉన్నాయి. పార్టీలు తమ రిజిస్ట్రేషన్ సమయంలో పేరు, చిరునామా, ఆఫీస్ బేరర్లు మొదలైన వివరాలను అందించాలి. ఏదైనా మార్పులు ఉంటే ఎటువంటి ఆలస్యం లేకుండా కమిషన్‌కు తెలియజేయాలి. తొలగించబడిన గుర్తింపు లేని పార్టీలుచట్టంలోని సెక్షన్ 29 , సెక్షన్ 29 నిబంధనల ప్రకారం ఎటువంటి ప్రయోజనాలను పొందేందుకు అర్హులు కావు. అయితే కమిషన్ యొక్క ఈ నిర్ణయంపై వేటు పడిన పార్టీలు 30 రోజుల్లోపు అప్పీల్ చేసుకోవచ్చు.

# ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత రోహిత్, కోహ్లీ మరో షాకింగ్ డెసిషన్




టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ రోహిత్ శర్మ మరో షాకింగ్ డెసిషన్ తీసుకోబోతున్నారా? ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత తమ నిర్ణయాన్ని వెల్లడించనున్నారా? అవుననే అంటున్నాయి బీసీసీఐ వర్గాలు. గతేడాది టీ-20 ప్రపంచకప్ తర్వాత ఇద్దరూ ఒకేసారి అంతర్జాతీయ టీ-20లకు వీడ్కోలు పలికారు. ఇక, ఈ ఏడాది ఐపీఎల్ తర్వాత ఇద్దరూ ఒకేసారి టెస్ట్ ఫార్మాట్ నుంచి వైదొలిగారు. ప్రస్తుతం వీరిద్దరూ వన్డేల్లో మాత్రం టీమిండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు.వైట్ బాల్ క్రికెట్‌లో గొప్ప ఆటగాళ్లుగా పేరు తెచ్చుకున్న కోహ్లీ, రోహిత్ త్వరలోనే వన్డే క్రికెట్ నుంచి కూడా వైదొలగబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ ఏడాది అక్టోబర్‌లో ఆస్ట్రేలియాలో టీమిండియా వన్డే సిరీస్ ఆడబోతోంది. ఆ సిరీస్ తర్వాత రోహిత్, కోహ్లీ ఒకేసారి వన్డేలకు కూడా రిటైర్మెంట్ ప్రకటించవచ్చని తెలుస్తోంది. నిజానికి వీరిద్దరూ 2027 వన్డే ప్రపంచకప్ వరకు కొనసాగాలని భావిస్తున్నట్టు ఆ మధ్య వార్తలు వచ్చాయి. అయితే ఆ ప్రపంచకప్ ఆడాలంటే బీసీసీఐ నిబంధనల ప్రకారం వీరిద్దరూ ఈ ఏడాది డసె బర్‌లో జరిగే దేశీయ వన్డే సిరీస్ అయిన విజయ్ హజారే ట్రోఫీ ఆడవలసి ఉంటుంది ఈ నేపథ్యంలో విజయ్ హజారే ట్రోఫీ కీలకం కాబోతోంది. ఈ ట్రోఫీలో ఆడితేనే రోహిత్, కోహ్లీ పేర్లను ప్రపంచకప్ కోసం పరిశీలిస్తారు. ఆ ట్రోఫీలో మెరుగ్గా రాణించిన యువ ఆటగాళ్ల వైపే సెలెక్టర్లు మొగ్గుచూపుతారనడంలో సందేహం లేదు. ఈ నేపథ్యంలో యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలనే ఉద్దేశంతో వీరిద్దరూ ఆస్ట్రేలియాలోనే తమ రిటైర్మెంట్ ప్రకటిస్తారని ఊహాగానాలు వినబడుతున్నాయి. ఆస్ట్రేలియాలో ఈ ఏడాది అక్టోబర్‌లో జరిగే వన్డే సిరీస్ ముగిసిన తర్వాత 2027 ప్రపంచకప్ లోపు టీమిండియా మరో ఆరు వన్డే సిరీస్‌లు ఆడబోతోంది.

# త్వరలో పబ్లిక్ ఇష్యూకి ఎస్‌బీఐ ఎంఎఫ్ జనరల్ ఇన్సూరెన్స్

**ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి**




**హైదరాబాద్ :** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బీఐ).. తన రెండు అనుబంధ సంస్థలను స్టాక్ మార్కెట్లో లిస్టింగ్ చేసేందుకు సిద్ధమవుతోంది. బ్యాంక్ అనుబంధ సంస్థలైన ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్, అసెట్ మేనేజ్‌మెంట్ కంపెనీ ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్ సంస్థలను పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ)కి తీసుకువచ్చే విషయాలను పరిశీలిస్తున్నట్లు ఎస్‌బీఐ చైర్మన్ చల్లా శ్రీనివాసులు శెట్టి వెల్లడించారు. శనివారం నాడిక్కడ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌ల్లో ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్.. ప్రత్యేక హెల్త్ ఇన్సూరెన్స్ శాఖలను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఈ రెండు అనుబంధ సంస్థలను మార్కెట్లో లిస్టింగ్ చేసే విషయాన్ని చురుగ్గా పరిశీలిస్తున్నట్లు ఆయన చెప్పారు. అయితే ఎప్పటిలోగా వీటిని లిస్ట్ చేయాలనే దానిపై ఇంకా ఒక నిర్ణయం తీసుకోలేదన్నారు. ఎస్‌బీఐ కింద మొత్తం 18 నాన్ బ్యాంకింగ్ అనుబంధ సంస్థలున్నాయని, వీటిల్లో జీవిత బీమా, బీమాయేతర, మ్యూచువల్ ఫండ్స్ వంటి సంస్థలు ప్రపంచ స్థాయి ఆర్థిక సర్వీసులు అందిస్తున్నాయని తెలిపారు. ఈ అనుబంధ సంస్థల్లో ఎస్‌బీఐ రూ.6,500 కోట్లు పెట్టుబడిగా పెడితే ప్రస్తుతం వీటి విలువ రూ.4 లక్షల కోట్లకు చేరుకుందని శెట్టి వివరించారు. సుంకాల ప్రభావం పరిమితమే..అమెరికా గరిష్ఠ సుంకాల ప్రభావం భారత్‌పై అంతగా ఉండదని ఎస్‌బీఐ చైర్మన్ శెట్టి తెలిపారు. భారత్ నుంచి అమెరికా సహా వివిధ దేశాలకు పెద్దఎత్తున ఎగుమతులు జరుగుతున్నాయని, దీంతో సుంకాల ప్రభావం తక్కువగా ఉంటుందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. రసాయనాలు, టెక్స్‌టైల్స్, వజ్రాభరణాలు, ఆక్వా రంగంపై మాత్రమే ఈ సుంకాల ప్రభావం అధికంగా ఉండనుందని, అయితే ఈ రంగాలకు ఎస్‌బీఐ ఇచ్చిన రుణాలు కూడా చాలా పరిమిత స్థాయి లోనే ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఒకవేళ ఈ రంగాలకు ప్రభుత్వం ఉపశమనం కల్పిం చాలని నిర్ణయిస్తే అప్పటి పరిస్థితుల ఆధారంగా తాము ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉందని ఆయన వివరించారు.హెల్త్ ఇన్సూరెన్స్ కోసం ప్రత్యేక శాఖలుఎస్‌బీఐ జనరల్ ఇన్సూ రెన్స్ దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో హెల్త్ ఇన్సూరెన్స్ కోసం ప్రత్యేక శాఖలను ప్రారంభించింది. తెలుగు రాష్ట్రా ల్లోని ప్రధాన పట్టణాల్లో మొత్తం 30 ప్రత్యేక శాఖలను ప్రారంభించినట్లు ఎస్‌బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ నవీన్ చంద్ర ఝా వెల్లడించారు. అందరికీ ఆరోగ్య బీమా అందుబాటులోకి తీసుకురావాలన్న ఉద్దేశంతో వీటిని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. భవిష్యత్‌లో వీటిని దేశవ్యాప్తంగా విస్తరించ నున్నట్లు ఆయన చెప్పారు. సంస్థకు చెందిన అన్ని రకాల బీమా ఉత్పత్తులు ఈ శాఖల్లో అందుబాటులో ఉంటాయని ఝా తెలిపారు.

# డకెట్ సవాల్‌ను స్వీకరించా అందుకే అలా వీడ్కోలు పలికాను




అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ప్రవర్తనపై దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్ ఔట్ చేసిన తర్వాత.. అతడి భుజంపై చేయి వేసి మాట్లాడినందు భారత పేసర్‌పై నిషేధం విధించాలని డకెట్ కోచ్ డిమాండ్ చేస్తున్నాడు. తన ప్రవర్తన వివాదాస్పదం కావడంపై ఆదివారం ఆకాశ్ దీప్ స్పందించాడు. ఓవల్ టెస్టులో డకెట్ సవాల్ విసరడం వల్లనే తాను అలా వీడ్కోలు పల కానని.. అంతే తప్ప అందులో వేరే ఉద్దేశమేది లేదని ఆకాశ్ తెలిపాడు.సిరీస్ ఫలితాన్ని నిర్ణయించిన ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ఓవర్లో డకెట్ బౌండరీలతో చెలరేగాడు. బజ్ బాట్ ఆటతో చెలరేగుతూ స్కోర్ బోర్డును ఉరికిం చాడు. 'నువ్వు నన్ను ఔట్ చేయలేవు' అని అనడంతో ఆకాశ్ అవునా.. 'ఔట్ చేసి తీరుతాను' అనుకున్నాడు. హాఫ్ సెంచరీతో విరుచుకుపడిన అతడిని ఔట్ చేసి ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు భారత పేసర్. 'నాకు డకెట్‌పై మం చి రికార్డు ఉంది. అతడిని పలుమార్లు ఔట్ చేశాను. లెఫ్ట్ హ్యాండర్లను వెనక్కి పంపడం అంటే నాకిష్టం. డకెట్ ఏమీ ప్రత్యేకం కాదు. కానీ, ఆ రోజు మాత్రం అతడు నా లైన్ అండ్ లెంగ్త్‌ను దెబ్బతీశాడు. సహజమైన షాట్లకు బదు ఓలు రివర్స్ స్వీప్, స్వీప్ షాట్లతో నాపై పైచే యి సాధించాడు. అంతేకాదు 'ఈ రోజు నాది. ఔట్ చేయలేవు' అని నాతో అన్నాడు.

# బ్యాంకింగ్ సేవల్లో సమస్యలున్నాయా



ఆర్‌బీఐకి ఫిర్యాదు చేస్తే సరిప్రస్తుతం రోజువారీ జీవితంలో ఆర్థిక లావాదేవీలు నిత్యకృత్యమై పోయాయి. అవి బ్యాంకుల ద్వారా కావచ్చు లేదా నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ సంస్థలు (ఎన్‌బీఎఫసీలు) లేదా డిజిటల్ పేమెంట్స్ కావచ్చు. టెక్నాలజీ పుణ్యమాని వీటి సేవలు ఎంత సులభమయ్యాయో.. అదే సమయంలో సమస్యలూ పెరిగిపోతున్నాయి. ఈ సమస్యలపై సంబంధిత సంస్థలకు ఫిర్యాదు చేసినా సరైన స్పందన ఉండదు. ఉన్నా.. అది మొక్కుబడిగానే ఉంటోంది. అయితే వీటన్నిటికి పరిష్కారం చూపేందుకు భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ప్రత్యేకంగా ఒక ఆన్‌లైన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చింది. లావాదేవీలు లేదా ఇతరత్రా బ్యాంకింగ్ సమస్యలు ఏమైనా ఉంటే ఖాతాదారులకు తన కంప్లయింట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (సీఎంఎస్) ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా ఆర్‌బీఐ పరిష్కారం చూపుతోంది. ఆ వివరాలు మీకోసం..ఎప్పుడు ఫిర్యాదు చేయాలి?సేవల్లో లోపాలు ఉంటే ముందు సంబంధిత బ్యాంకు, ఎన్‌బీఎఫసీ లేదా డిజిటల్ పేమెంట్ చానల్ పార్ట్‌నర్ కే ఫిర్యాదు చేయాలి. ఆ ఫిర్యాదును సంబంధిత సంస్థలు నెల రోజుల్లోగా పరిష్కరించాలి. ఈ నెల రోజుల్లో వాటి నుంచి సమాధానం రాకపోయినా, వచ్చినా వారి సమాధానం మీకు సంతృప్తిక రంగా లేకపోయినా నేరుగా ఛిఝట .టఛజీ.చిటజ.జ్నీ? పోర్టల్ ద్వారా ఆర్‌బీఐ కి ఫిర్యాదు చేయవచ్చుపరిష్కార ప్రక్రియ మీ ఫిర్యాదు అందిన వెంటనే ఆర్‌బీఐ.. పరిష్కారం కోసం సంబంధిత సంస్థలకు పంపిస్తుంది. సంబంధిత సంస్థలు దీనికి నిర్ణీత గడువులోగా సమాధానం ఇవ్వాలి. సమాధానం రాకుంటే అంబుడ్స్‌మన్ రంగంలోకి దిగుతుంది. ఇందుకు మీ నుంచి మరింత సమాచారం అవసరమైతే అడుగుతుంది. అవసరమనుకుంటే సంబంధిత సంస్థ, ఫిర్యాదు చేసిన ఖాతాదారుడి మ?ధ్య అంబుడ్స్‌మన్ మధ్యవర్తిత్వం వహించి సమస్య పరిష్కరిస్తుంది. సీఎంఎస్ పోర్టల్ ద్వారా అందే ఫిర్యాదుల్లో చాలా వరకు నెల రోజుల్లో పరిష్కారమ వుతాయి. మధ్యవర్తిత్వం విఫలమైతే అంబుడ్స మన్ నిర్ణయం తీసుకుం టుంది. ఆ నిర్ణయం మీకు అంగీకారమైతే సంబంధిత సంస్థలు నెల రోజుల్లోగా కచ్చితంగా దాన్ని అమలు చేయాలి.నచ్చకపోతే ?అంబుడ్స్‌మన్ తీర్పు ఫిర్యాదుదారుడికి నచ్చితే సరి. లేకపోతే తీర్పు వెలువడిన నెల రోజుల్లోగా ఆర్‌బీఐకే చెందిన అప్పిల్లేట్ అథారిటీకి అప్పీల్ చేసుకోవచ్చు. ఈ సంస్థ తీర్పు కూడా నచ్చకపోతే ఫిర్యాదుదారుడు కన్స్యూమర్ కోర్టు లేదా న్యాయస్థానాన్ని ఆశ్రయించవచ్చు.అంతా ఉచితంఆర్‌బీఐ సీఎంఎస్ పోర్టల్ సేవలు పూర్తిగా ఉచితం. బ్యాంకులు, ఎన్‌బీఎఫసీలు లేదా పేమెంట్ చానల్స్ ఆఫీసు మెట్లు ఎక్కకుండానే మీ ఫిర్యాదులను ఈ పోర్టల్ ద్వారా ఉచితంగా పరిష్కరించుకోవచ్చు. కాకపోతే అన్ని సాక్ష్యాలు పక్కాగా ఉండాలి.ఏ వివరాలు ఇవ్వాలి ఫిర్యాదులో మీ పేరు, ఫోన్ నంబరు, చిరునామా, సమస్య ఉన్న బ్యాంకు, ఎన్‌బీఎఫసీ వివరాలు, సమస్య వివరాలు ఇవ్వాలి. సమస్య పరిష్కారం కోసం ఆయా సంస్థలతో మీరు జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాలు, ఫిర్యాదు రిఫరెన్స్ నంబర్లు, స్క్రీన్ షాట్ల వివరాలను కూడా అప్‌లోడ్ చేయాలి. ఈ వివరాల ఆధారంగా మీకు ఒక రిఫరెన్స్ నంబరు జనరేట్ అవుతుంది.

# డకెట్ సవాల్‌ను స్వీకరించా అందుకే అలా వీడ్కోలు పలికాను



అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ప్రవర్తనపై దుమారం రేగుతున్న విషయం తెలిసిందే. ఇంగ్లండ్ ఓపెనర్ బెన్ డకెట్‌ను ఔట్ చేసిన తర్వాత.. అతడి భుజంపై చేయి వేసి మాట్లాడినందు భారత పేసర్‌పై నిషేధం విధించాలని డకెట్ కోచ్ డిమాండ్ చేస్తున్నాడు. తన ప్రవర్తన వివాదాస్పదం కావడంపై ఆదివారం ఆకాశ్ దీప్ స్పందించాడు. ఓవల్ టెస్టులో డకెట్ సవాల్ విసరడం వల్లనే తాను అలా వీడ్కోలు పల కానని.. అంతే తప్ప అందులో వేరే ఉద్దేశమేది లేదని ఆకాశ్ తెలిపాడు.సిరీస్ ఫలితాన్ని నిర్ణయించిన ఓవల్ టెస్టులో ఆకాశ్ దీప్ ఓవర్లో డకెట్ బౌండరీలతో చెలరేగాడు. బజ్ బాట్ ఆటతో చెలరేగుతూ స్కోర్ బోర్డును ఉరికిం చాడు. 'నువ్వు నన్ను ఔట్ చేయలేవు' అని అనడంతో ఆకాశ్ అవునా.. 'ఔట్ చేసి తీరుతాను' అనుకున్నాడు. హాఫ్ సెంచరీతో విరుచుకుపడిన అతడిని ఔట్ చేసి ఇంగ్లండ్‌కు షాకిచ్చాడు భారత పేసర్. 'నాకు డకెట్‌పై మంచి రికార్డు ఉంది. అతడిని పలుమార్లు ఔట్ చేశాను. లెఫ్ట్ హ్యాండర్లను వెనక్కి పంపడం అంటే నాకిష్టం. డకెట్ ఏమీ ప్రత్యేకం కాదు. కానీ, ఆ రోజు మాత్రం అతడు నా లైన్ అండ్ లెంగ్త్‌ను దెబ్బతీశాడు. సహజమైన షాట్లకు బదులు రివర్స్ స్వీప్, స్వీప్ షాట్లతో నాపై పైచేయి సాధించాడు. అంతేకాదు 'ఈ రోజు నాది. నువ్వు నన్ను ఔట్ చేయలేవు'అన్నాడు.

# జియో అదిరిపోయే ఆఫర్ రీఛార్జ్ చేసుకుంటే నెట్‌ఫ్లిక్స్ ఫ్రీ







మీకు ఇష్టమైన షోలు , సినిమాలను నెట్‌ఫ్లిక్స్‌లో అదనపు డబ్బు చెల్లించకుండా చూడాలనుకుంటే, రిలయన్స్ జియో మీకు గొప్ప ఆఫర్‌ను తీసుకొచ్చింది. కొన్ని ప్రత్యేక జియో ప్రీపెయిడ్ ప్లాన్‌లతో, మీరు ఇప్పుడు ఉచిత నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్ పొందుతారు. ప్రత్యేక బిల్లు లేదు, ఇబ్బంది లేదు, రీఛార్జ్ చేసి వెంటనే స్ట్రీమింగ్ యాక్సెస్ చేయవచ్చు., మొబైల్ నెట్‌ఫ్లిక్స్ ఒకే ప్లాన్‌లో..సాధారణంగా నెట్‌ఫ్లిక్స్ నెలవారీ ప్లాన్ కొన్ని వందల రూపాయలు ఉంటుంది. కానీ జియో యొక్క ఈ ప్రత్యేక రీఛార్జ్ ప్యాక్‌లలో, మీరు మొబైల్ రీఛార్జ్, నెట్‌ఫ్లిక్స్ రెండింటి ప్రయోజనాన్ని పొందుతారు. దీంతో పాటు జియోటీవీ, జియోక్లౌడ్ సౌకర్యాన్ని లభిస్తుంది. వినోదం, డేటా ఒకే రీఛార్జ్‌లో అయితపోతుంది.రూ. 1,299 ప్లాన్ చెల్లుబాటు: 84 రోజులుఇతర ప్రయోజనాలు: అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 బోనస్: నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్, జియోటీవీ ,జియోక్లౌడ్ యాక్సెస్‌తక్కువ నెట్ ఉపయోగించే వారికి ఈ ప్లాన్ బెటర్.రూ.1,799 ప్లాన్ చెల్లుబాటు: 84 రోజులుఇతర ప్రయోజనాలు: అన్‌లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 బోనస్: నెట్‌ఫ్లిక్స్ బేసిక్ ప్లాన్, జియోటీవీ, జియోక్లౌడ్ యాక్సెస్మీరు ఎక్కువగా వీడియో స్ట్రీమింగ్, ఆన్‌లైన్ గేమింగ్, వీడియో కాలింగ్ లేదా పెద్ద ఫైల్‌లను డౌన్‌లోడ్ చేస్తుంటే.. ఈ ప్లాన్ మీకు మంచిది.ఆఫర్‌ను ఎలా పొందాలి యాప్, జియో వెబ్‌సైట్ లేదా ఏదైనా యూపీఐ యాప్ నుండియొక్క ఈ ప్రత్యేక రీఛార్జ్ రూ.1,299 లేదా రూ.1,799కి రీఛార్జ్ చేయండి. రీఛార్జ్ యాక్టివేట్ అయిన తర్వాత మీ నెట్‌ఫ్లిక్స్ ఖాతాను లింక్ చేయండి. మీకు ఇష్టమైన కంటెంట్‌ను తక్షణమే ఆస్వాదించ వచ్చు. జియోలోని కొన్ని ఇతర ప్లాన్‌లు జియోహా ట్‌స్టార్, అమెజాన్ ప్రైమ్ వంటి సబ్‌స్క్రిప్షన్‌లను కూడా అందిస్తాయి.ఎయిర్‌టెల్ ప్రయోజనా లు.రూ. 181 ప్లాన్: 30 రోజుల చెల్లుబాటు, డేటా, ఎయిర్‌టెల్ ఎక్స్‌స్ట్రీమ్ ప్లే సబ్‌స్క్రిప్షన్, ఇందులో సోనిలివ్ సహా22ం ప్లాట్‌ఫామ్‌లకు ఉచిత యాక్సెస్ ఉంటుంది.రూ. 451 ప్లాన్: 30 రోజుల యూపీఐ యాంచెల్లు బాటు, 50డేటా. జియో హాట్‌స్టార్‌కు సబ్‌స్క్రిప్షన్ లభిస్తుంది. దీని ద్వారా మీరు క్రికెట్, బాలీవుడ్, వెబ్ సిరీస్‌లను చూడవచ్చు.

# తొలి టీ20 సఫారీ, ఆసీస్ స్క్వాడ్‌లో ఉన్నది వీళ్లే




ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్లో తలపడిన దక్షిణాఫ్రికా ఆస్ట్రేలియా మరోసారి తలపడనున్నాయి. టెస్టు గద పోరులో హెూరాహెూరీగా ఢీకొన్న ఇరుజట్లు ఈసారి పొట్టి సిరీస్‌కు సిద్ధమవుతున్నాయి. మిచెల్ మార్ష్ సారథ్యంలోని ఆసీస్, ఎడెన్ మర్‌క్రమ్ నేతృత్వంలోని ప్రొటిస్ టీమ్ మధ్య ఆగస్టు 10 ఆదివారం తొలి మ్యాచ్‌తో మూడు టీ20ల సిరీస్ షురూ కానుంది.వారం రోజుల ఈ సిరీస్‌కు డార్విన్స్ మర్రార స్టేడియం వేదిక కానుంది. దాదాపు 17 సంవత్సరాల తర్వాత ఆస్ట్రేలియాలోని ఈ ఉత్తర భాగంలో క్రికెట్ మ్యాచ్‌లు జరుగబోతున్నాయి. రికార్డుల విషయానికొస్తే.. ఇప్పటివరకూ ఇరుజట్లు 25 టీ20లు ఆడాయి. వీటిలో కంగారూ జట్టు 25 విజయాలతో ఆధిపత్యం చెలాయించగా సపారీ జట్టు మాత్రం 8 మ్యాచుల్లో గెలిచిందంతే. క్రికెట్ అభిమానులు స్టార్ స్పోర్ట్స్ ఛానెల్లో, జియో హాట్‌స్టార్ యాప్‌లో మ్యాచ్‌లను లైవ్‌గా చూడొచ్చు.

## పుష్ప స్టైల్‌లో నడిరోడ్డుపై రచ్చ చేసిన కుర్రాళ్లు.

సుకుమార్ దర్శకత్వంలో అల్లు అర్జున్, రష్మిక ప్రధాన పాత్రలలో రూపొందిన భారీ బడ్జెట్ చిత్రం పుష్ప. ఈ సినిమా సృష్టించిన సెన్సేషన్ అంతా ఇంతా కాదు. ఈ సినిమాలో బన్నీ నటనకి ఏకంగా నేషనల్ అవార్డ్ కూడా దక్కింది. ఇక పుష్ప చిత్రం మంచి విజయం సాధించడంతో ఈ మూవీకి సీక్వెల్‌గా పుష్ప2 తీసాడు సుకుమార్. ఈ మూవీ భారీ విజయం సాధించింది. పుష్ప 2: ది రూల్ గత ఏడాది డిసెంబర్ 5న విడుదలై బాక్సాఫీస్‌ని షేక్ చేసింది. ఈ సినిమా తెలుగుతో పాటు హిందీ, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో విడుదలై మంచి అప్లాజ్ అందుకుంది. పుష్ప చిత్రం విడుదలై చాలా రోజులే అవుతున్నా ఆ ఫీవర్ తగ్గడం లేదు. ఎక్కడో ఒక చోట మనకు పుష్ప హంగామా కనిపిస్తూనే ఉంటుంది. తాజాగా బీహార్‌లో కొందరు కుర్రాళ్లు అల్లు అర్జున్ తరహాలో తగ్గేదే లే అంటూ రోడ్లపైన తెగ హంగామా చేశారు. మ్యూజిక్ పెట్టుకొని అందరు కూడా పుష్ప స్టైల్‌లో రచ్చ చేస్తుంటే చుట్టు పక్కల వారు వారిని అదే విధంగా చూస్తూ ఉండిపోయారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఇక ఈ వీడియోపై బన్నీ అభిమానులు అయితే క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు. అల్లు అర్జున్ క్రేజ్ అంటే ఇలానే ఉంటది మరీ అని అంటున్నారు.పుష్ప 2 కథలో



పుష్పరాజ్- భన్వర్ సింగ్ షెఖావత్ (ఫహాద్ ఫాజిల్) మధ్య సీన్స్ ఉత్కంఠని పెంచాయి. భారీ యాక్షన్ పుష్ప స్టైల్‌లో రచ్చ సన్నివేశాలు, చక్కటి డైలాగ్స్, దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ఈ సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లింది. 'పుష్ప అంటే ఫ్లవర్ అనుకుంటివా ఫ్లవర్ కాదు..' అనే డైలాగ్ ఒకటి, తగ్గేదే లే అనే డైలాగ్ మాత్రం ఇప్పటికీ చాలా మంది నోళ్లలో నానుతూ ఉంది. ఇక బన్నీ ఇప్పుడు అట్లీ దర్శకత్వంలో భారీ బడ్జెట్ చిత్రం చేస్తు న్నాడు. ఈ చిత్రం కూడా బన్నీ స్థాయిని మరి ంత పెంచనుందని అంటున్నారు. ఇప్పటికే అన్నీ ప్రీ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తైనట్టు తెలుస్తుండగా, త్వరలోనే షూటింగ్ మొదలు పెట్టనున్నారు.

## బాలకృష్ణతో సినిమాపై స్పందించిన శ్రీనువైట్ల.

టాలీవుడ్ ఒకప్పటి స్టార్ దర్శకుడు శ్రీనువైట్ల ప్రస్తుతం హిట్లు లేక సతమవుతున్న విషయం తెలిసిందే. ఇటీవల 'విశ్వం' (గోపీచంద్)తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన అతడు ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయాడు. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ఉన్నాడు. అయితే చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్‌లతో సినిమాలు చేసిన శ్రీనువైట్ల బాలకృష్ణతో సినిమాను తెరకెక్కించలేదన్న విషయం తెలిసిందే. తాజాగా బాలయ్యతో సినిమా ఉంటుందా లేదా అనే విషయంపై మీడియా అతడిని అడుగగా.. శ్రీనువైట్ల మాట్లాడుతూ.. బాలకృష్ణ అంటే తనకు చాలా ఇష్టమని అతడు నటించిన 'ప్రాణానికి ప్రాణం' సినిమాతోనే తన కెరీర్ మొదలయ్యింది తెలిపాడు. అయితే బాలయ్యతో సినిమా చేయాల్సి ఉన్నా అనుకోని కారణాల వలన అది ముందుకు పోలేదని.. ఫ్యూచర్‌లో అయిన బాలకృష్ణతో తప్పకుండా సినిమా చేస్తానని తెలిపాడు శ్రీనువైట్ల.



## ఆంధ్రా కింగ్ తాలుకా సినిమా ఏమైంది రామ్ ఇచ్చిన క్లారిటీ ఇదే

టాలీవుడ్‌లో యంగ్ అండ్ ఎనర్జిటిక్ హీరోగా పేరు సంపాదించుకున్న రామ్ పోతినేనికి అందం, అభినయం, మాస్ క్రేజ్ అన్నీ ఉన్నాయి. కానీ కథల ఎంపిక విషయంలో జరుగుతున్న పొరపాట్లు అతన్ని స్టార్ హీరోల జాబితాలోకి తీసుకెళ్లడంలో అడ్డుపడుత ున్నాయి. టైర్-2 హీరోలలో టాప్ ప్లేస్ దక్కించుకునే అన్ని అర్హతలూ ఉన్నా, ఇప్పటికీ రామ్ ఆశించిన స్థాయికి చేరుకోలేకపోతున్నారు. పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన ఇస్మార్ట్ శంకర్ తర్వాత రామ్ కు ఒక హిట్టు పడలేదు. ఆ సినిమా విజయం చూసి మాస్ బాట పట్టిన రామ్, అదే ట్రాక్‌లో వరు సగా ఫ్లాపులు చవిచూశారు. ఈ పరాజయాల వల్ల ఇప్పుడు మళ్లీ తన పాత స్టైల్‌కి, లవ్ స్టోరీల వైపు మళ్లారు.ప్రస్తుతం 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' సినిమాతో గుర్తింపు పొందిన దర్శకుడు మహేష్ బాబు పచ్చిగోల దర్శకత్వంలో ఓ రొమాంటిక్ ఎంటర్టైనర్‌లో నటిస్తున్నారు రామ్. ఈ సినిమా పేరు ఆంధ్రా కింగ్ తాలూకా. హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తుండగా, ప్రముఖ నటుడు ఉపేంద్ర కీలక పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా షూటింగ్ తుది దశలో ఉన్నా, మేకర్స్ నుంచి ఇప్పటివరకు రిలీజ్ డేట్ గురించి ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. దీంతో రామ్ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో



అప్డేట్స్ కోసం ఎదురుచూస్తున్నారు.ఇటీవల అనుపమ పరమేశ్వరన్ ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'పరదా' సినిమా ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌కి చీఫ్ గెస్ట్‌గా హాజరైన రామ్, అక్కడ అభిమానుల సందడి మధ్య స్టేజ్ మీద మాట్లాడారు. ఈలలు, అరుపులు పెడుతూ ఫ్యాన్స్ హడావిడి చేయడంతో, "ఇది మన సినిమా ఈవెంట్ కాదు, మన సినిమా ఈవెంట్‌లో మాట్లాడుకుం దాం" అంటూ వారిని సున్నితంగా కూల్ చేశారు. అయితే ఆ ఈవెంట్‌లో యాంకర్ నుంచి వచ్చిన ప్రశ్న.."ఆంధ్రా కింగ్ తాలూకా అప్డేట్ ఎప్పుడొస్తుంది?" అన్నదానికి, రామ్ సీరియస్‌గా స్పందిస్తూ, "పరదా సినిమా విడు దలకి ముందే (ఆగస్టు 22కి ముందు) మా సినిమా నుంచి అప్డేట్ ఇస్తాం" అని ప్రకటిం చారు. దీంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీ అయ్యారు.

## మహేష్ కన్నా ముందే పవన్ మెడలో త్రిశూలం లాకెట్

సూపర్ స్టార్ మహేష్ బాబు 50వ పుట్టిన రోజు సందర్భంగా అభిమానులకు ప్రత్యేక గిఫ్ట్ అందించారు దర్శకుడు రాజమౌళి. ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న రాజమౌళి మహేష్ బాబు కాంబినేషన్ ప్రాజెక్ట్ 29 కి సంబంధించి ఆసక్తికర అప్డేట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుషీగా ఉన్నారు. దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి ఈ స్పెషల్ డేకి గిఫ్ట్‌గా ఓ పోస్టర్‌ను విడుదల చేస్తూ, నవంబర్‌లో సినిమా గ్లింప్స్ రానుందని అధికారికంగా ప్రకటించారు. అయితే రిలీజ్ చేసిన పోస్టర్‌లో మహేష్ ఫేస్ కనిపించకపోయినా, ఆయన మెడలో ఉన్న లాకెట్ అందరి దృష్టిని ఆకర్షించింది.ఆ లాకెట్‌లో మూడు నామాలు, త్రిశూలం, ఢమరుకం, నంది, రుద్రాక్షలు వరుసగా అమర్చబడి ఉన్నాయి. అయితే ఇది సాధారణ లాకెట్ కాదు, దీని డిజైన్‌లో హిందూ మైథలాజీలో శివుడికి సంబంధించిన ప్రతీకలు ఉండటంతో కథలో శివతత్వానికి సంబంధించిన అంశాలు ఉండే అవకాశంపై ఊహాగానాలు పెరిగిపోయాయి. ఈ లాకెట్ చూసిన పలువురు సినీ విశ్లేషకులు, అభిమానులు.. "బాహుబలి తరహాలోనే ఈ సినిమాలో కూడా శివుడహిందూ మైథలాజీలో బ్యాక్‌డ్రాప్‌లో సన్నివేశాలు ఉంటాయా?" అంటూ ఆసక్తిగా చర్చించుకుంటున్నారు. మరోవైపు ఈ చిత్ర కథ లాకెట్ చుట్టూ కథ



తిరుగుతుందా, లేకుంటే అందరి దృష్టి మరల్చడానికి ఇలాంటి సర్‌ప్రైజ్ ఇచ్చారా అని ముచ్చటించుకుంటున్నారు.ఇక ఇదిలా ఉంటే పవన్ కళ్యాణ్ 'అత్తారింటికి దారేది', 'బ్రో' చిత్రాల్లో ఇలాంటి లాకెట్ ధరించాడు. ఈ లాకెట్లు అప్పట్లో ఎంత వైరల్ అయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు మహేష్ బాబు మెడలో కనిపించిన లాకెట్ కూడా అంతే వైరల్ అవుతోంది. ఈ లాకెట్ కూడా మార్కెట్‌లోకి వస్తే, భారీగా సేల్స్ జరగడం ఖాయం అంటున్నారు. మొత్తానికి రాజమౌళి అందరి దృష్టి ఆ లాకెట్‌పై పడేలా చేసి మూవీపై మరింత ఆసక్తి పెంచాడు. ఇక మహేష్ బాబు %-% రాజమౌళి కాంబినేషన్‌కు ఇది తొలి సినిమా కాగా, అంతర్జాతీయ స్థాయిలో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్ యాక్షన్ అడ్వెంచర్ డ్రామా గా రూపొందుతుందని సమాచారం. నవంబర్‌లో గ్లింప్స్ వస్తుండటంతో, ఆ రోజు అభిమానులు మినీ పండుగ జరుపుకోనున్నారు.

## విజయ్ దేవరకొండతో హరీశ్ శంకర్ మూవీ కెరీర్ నాశనం చేసుకోవద్దంటూ ఫ్యాన్స్ విజ్ఞప్తి



కింగ్‌డమ్ సినిమాతో ఇటీవలే హిట్‌ని అందుకున్న యంగ్ హీరో విజయ్ దేవరకొండ త్వరలో దర్శకుడు హరీశ్ శంకర్‌తో సినిమా చేయబోతున్నట్లు వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. వీరిద్దరి కాంబినేషన్‌లో ఓ సినిమా రాబోతోందంటూ సోషల్ మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. అయితే ఈ విషయంపై విజయ్ దేవరకొండ అభిమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన హీరో ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాలని, విజయ్ తన కెరీర్‌ను నాశనం చేసుకోవద్దంటూ విజ్ఞప్తి చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. దర్శకుడు హరీశ్ శంకర్‌కి గబ్బర్ సింగ్ తర్వాత చెప్పుకోదగిన స్థాయిలో పెద్ద హిట్ రాలేదన్న విషయం తెలిసిందే. సాయి ధరమ్ తేజ్‌తో సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ సినిమా విజయం అందుకున్న కూడా హరీశ్‌కి పెద్దగా పేరు రాలేదు. ఇక రీసెంట్‌గా అతడి దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమా అయితే రవితేజ కెరీర్‌తో పాటు టాలీవుడ్ టాప్ టెన్ డిజాస్టర్‌లలో ఒకటిగా నిలిచింది. దీంతో హరీశ్ శంకర్ ఎవరితో సినిమా అనౌన్స్ చేస్తున్నాడు అంటే చాలు ఆ సినిమా డిజాస్టర్ అవుతుంది అనే టాక్ ముందే వస్తుంది. ప్రస్తుతం పవన్ కళ్యాణ్‌తో తెరకెక్కిస్తున్న ఉస్తాద్ భగత్‌సింగ్ చిత్రం కూడా సనాతన ధర్మం అనే కాన్సెప్ట్‌తో రాబోతుండడంతో ఈ చిత్రం కూడా పవన్ కెరీర్‌లో మరో అట్టర్ ఫ్లాప్‌ని నమోదు చేస్తుందని నెటిజన్లు తెలుపుతున్నారు. ఇదిలావుంటే హరీశ్ శంకర్ త్వరలోనే విజయ్ దేవరకొండతో ఒక సినిమా చేయబోతున్నాడు అనే వార్తలు వస్తుండటంతో రౌడీ అభిమానులు ఆందోళన చెందుతున్నారు. విజయ్ తన కెరీర్‌ని తనే నాశనం చేసుకున్న ఇంత బాధపడం కానీ ఇలా చేయకండి అంటూ కామెంట్లు పెడుతున్నారు.ప్రస్తుతం హరీశ్ శంకర్ పవన్ కళ్యాణ్ హీరోగా 'ఉస్తాద్ భగత్ సింగ్' సినిమాను డైరెక్ట్ చేస్తున్నారు. ఈ సినిమా పూర్తయిన తర్వాత విజయ్ దేవరకొండతో సినిమా ఉండవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మించనున్నట్లు సమాచారం. అయితే, ఈ ప్రాజెక్ట్ గురించి అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు.

## ఉస్తాద్ భగత్ సింగ్ ప్రమోషన్స్ షురూ అయ్యేది అప్పుడేనట

పవన్ కల్యాణ్ఇటీవలే హరిహరవీరమల్లు పార్టు 1 సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చిన విషయం తెలిసిందే. ఇక ప్రస్తుతం ఓజీ, ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాలపై తన ఫోకస్ అంతా పెట్టాడు. ఈ రెండు సినిమాలు బాక్సాఫీస్‌పై దండయాత్ర చేయడం పక్కా అని ధీమాగా ఎదురుచూస్తున్నారు అభిమానులు, ఫాలోవర్లు. వీటిలో సుజిత్ డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న ఓజీ సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.పవన్ కల్యాణ్ హరీష్ శంకందర్శకత్వంలో టైటిల్ రోల్ పోషిస్తున్న ఉస్తాద్ భగత్ సింగ్ ల. లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్ గ్లింప్స్ సినిమా ఏ రేంజ్‌లో ఉండబోతుందో హింట్ ఇచ్చేసింది. ఉస్తాద్ భగత్ సింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో షూటింగ్ జరుపుకుంటోంది. అయితే ఈ సినిమా ప్రమోషన్స్‌కు సంబంధించి మేకర్స్ కీలక నిర్ణయం తీసుకున్నారట. ఓజీ విడుదల అయ్యే వరకు ఉస్తాద్ భగత్ సింగ్ ప్రమోషన్స్‌ను మొదలు పెట్టొద్దని ఫిక్స్ అయ్యారని ఫిలింనగర్ సర్కిల్‌లో ఓ వార్త రౌండప్ చేస్తోంది.తాజా టాక్ ప్రకారం ఓజీ విడుదలయ్యాకే ఉస్తాద్ భగత్ సింగ్ ప్రమోషన్స్ షురూ కానున్నాయి. అంతేకాదు ఉస్తాద్ భగత్



సింగ్ ఫస్ట్ సింగిల్‌ను అక్టోబర్ తొలి లేదా రెండో వారంలోలాంచ్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు ఇన్‌సైడ్ టాక్. ఈ లెక్కన ఓజీ ఒక్కసారి థియేటర్లలోకి ఎంట్రీ ఇచ్చిన తర్వాత ఆ మేనియా నుంచి అభిమానులు బయట పడ్డాక ఉస్తాద్ భగత్ సింగ్ సందడి మొదలు కానుందన్నమాట. భగత్ సింగ్ ప్రమోషన్స్‌ను ఏదైమైనా పవన్ కల్యాణ్ టీం అభిమానులకు గ్యాప్ లేకుండా వినోదాన్ని అందించాలని గట్టిగానే ఫిక్సయినట్టు తాజా వార్తలు చెప్పకనే చెబుతున్నాయి.భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్‌లో తనదైన మ్యానరిజంతో సాగుతున్న పవన్ కల్యాణ్ డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతు న్నాయి. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

## చర్చలు ఫలించకపోతే షూటింగ్‌లు పూర్తిగా నిలిపివేస్తాం: ఫిల్మ్ ఫెడరేషన్




తెలుగు చలనచిత్ర పరిశ్రమలో వేతనాల పెంపు వివాదంపై తెలుగు ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్, నిర్మాతల మధ్య చర్చలు కొనసాగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఆదివారం జరగబోయే చర్చలు కూడా ఫలించకపోతే, ప్రస్తుతం నుంచి జరిగే అన్ని రకాల షూటింగ్‌లను పూర్తిగా నిలిపివేస్తామని ఫెడరేషన్ ప్రకటించింది. ప్రస్తుతం షూటింగ్ జరుపుకుంటున్న సినిమాలకు రెండు మూడు రోజులు షూటింగ్‌లకు సమయం మిస్తామని. మూడు సంవత్సరాలుగా వేతనాలను సవరించలేదని, ఈ కారణంగా తమ కార్మికులు జీవన వ్యయానికి ఇబ్బందులు పడుతున్నారని ఫెడరేషన్ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా, తమ వేతనాల్లో 30% పెంపును కోరుతున్నారు. అయితే, నిర్మాతలు ఈ ప్రతిపాదనను అంగీకరించడానికి సుముఖత చూపడం లేదని ఫెడరేషన్ ఆరోపించింది.